



# గొంతు కోసి.. నడిరోడ్డుపై మహిళ దారుణ హత్య

ఆత్మకూరు ఎస్ అక్టోబర్ 21, ప్రభాతవార్త

కారుతో ఢీ కొట్టి కిందపడిన మహిళను కత్తితో గొంతు కోసిన గుర్తు తెలియని దుండగులు. పట్టపగలు గ్రామం నడిబొడ్డు నుండి నడిచి వెళ్తున్న మహిళను గుర్తు తెలియని దుండగులు కారుతో ఢీ కొట్టి కింద పడిన మహిళను కత్తితో గొంతు కోసి దారుణంగా హత్య చేసిన


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 22, అక్టోబర్ 2025

16 పేజీలు




# రాజీ కుదుర్చుకుంటారా రంగంలోకి దిగమంటారా

**అక్రమ తూకాల వ్యాపారులకు అల్టిమేట్ జారీ చేసిన తూనికల శాఖ**

**వే బ్రిడ్జి కాంటాల్లో యదేచ్ఛగా సాగుతున్న అక్రమ తూకాలు**

**లబోదిబోమంటున్న అన్నదాతలు**

**గుడ్లప్పగించి చూస్తున్న అధికార యంత్రాంగం**

**యాదాద్రి జిల్లాలో ఆగని ధాన్యం అక్రమ తూకాలు**

భువనగిరి, అక్టోబర్ 21 ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లాలో యదేచ్ఛగా వే బ్రిడ్జి కాంటాల్లో అక్రమ తూకాల ను కొంతమంది వ్యాపారులు జోరుగా కొనసాగిస్తూనే ఉన్నారు. తూకాల్లో శఠగోపం పెట్టడమే కాకుండా వే బ్రిడ్జి కాంటాలనే కేంద్రంగా చేసుకొని మధ్య దళారి వ్యాపారులు జోరుగా అధికారుల కళ్ళ ఎదుటనే అందిన కాడికి అన్నదాతలను నిలువునా తుకాల్లోమోసం చేస్తూ దోచుకుంటున్న సంఘటనలు కో కొల్లాలుగా ఉన్నాయి. అక్రమార్కులపై కొరడా జల్పించాల్సిన తూనికల కొలతల శాఖ లో పని చేస్తే కొంతమంది అధికారులు సైతం మరో అడుగు ముందుకేసి వే బ్రిడ్జి కంటాల పేరుతో అక్రమ ధాన్యం తుకాల వ్యాపారం నిర్వహించే




2 లో..





2 లో..


# కొండమల్లేపల్లిలో.. దారుణం

**కుటుంబ కలహాలతో పిల్లలను చంపి,ఆత్మహత్యచేసుకున్న తల్లి**

కొండమల్లేపల్లి, 21అక్టోబర్, ప్రభాతవార్త:

కుటుంబ కలహాల కారణంగా మహిళ తన ఇద్దరు పిల్లను చంపి, తాను ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొండమల్లేపల్లిలో

# అందరి ఆమోదంతో.. అధ్యక్షుల ఎంపిక

**సమర్థవంతులకే అధ్యక్ష స్థానం**



**డిసిసి అధ్యక్షుల నియామకంపై ముగిసిన అభిప్రాయ సేకరణ**

**యువతకు పెద్దపీట**

**అధ్యక్ష పదవి దక్కకపోతే ఏఐసీసీలోకి**

**ఈ నెలాఖరు నాటికి డిసిసి అధ్యక్షుల ప్రకటన**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

నియోజకవర్గాల వారీగా పార్టీ శ్రేణుల అభిప్రాయ సేకరణ ముగిసింది. ఏఐసీసీ పరిశీలకులు నిర్వహించిన సమావేశాలలో మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఏఐసీసీ పరిశీలకులు పార్టీ శ్రేణుల నుండి పలు కోణాలలో అభిప్రాయాలను సేకరించారు. అందరి అభిప్రాయాలను క్రోడీకరించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా జిల్లా


2 లో..





2 లో..


# యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**మంత్రి నలమాద ఉత్తంకుమార్‌రెడ్డి**

**హుజూర్నగర్‌లో నిర్వహించే జాబ్ మేళాను స ద్వినియోగం చేసుకోవాలి**

**70 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశం కల్పించాం**

**జాబ్ మేళా లో 25 కంపెనీలు పాల్గొనే అవకాశం**

**ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పరిశ్రమలకు జాబ్ మేళాకు ఆహ్వానం**

**ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి ఉత్తమ్**

హుజూర్నగర్ (గరిడేపల్లి), అక్టోబర్ 21, ప్రభాతవార్త

నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. హుజూర్నగర్ పట్టణంలో ఈనెల 25న నిర్వహించే జాబ్ మేళా ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం ఆయన పర్యవేక్షించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

## రాజీ కుదుర్చుకుంటారా.. రంగంలోకి దిగమంటారా

**(మొదటి పేజీ తరువాయి..)**

కొంతమంది అక్రమార్కులతోనే డీల్ కుదుర్చు కునే పనిలో నిమగ్నం అయ్యారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పత్రికల్లో అక్రమ తూకాలపై వార్తలు వస్తున్నాయని,రాజీకుదుర్చుకుంటారా, తమని రంగం లోకి దిగమంటారా అంటూ నేరుగా కొంతమంది వే బ్రిడ్జి కాంటాల నిర్వాహకులకు ఫోన్లు చేసి అల్టిమేట్ జారీ చేసిన వైనంపై ఆ శాఖ పనితీరుపై వస్తున్న ఆరో పణలకు మరింత బలం చేకూరినట్లు అవుతుంది. అక్ర మార్కులపై ఉక్కుపాదం మోపాల్సిన తూనికల కొల తల శాఖ నిద్ర మత్తులో జోగుతుండడంతో జిల్లా లో ధాన్యం తూకాల దందా మరింత వేగం పుంజు కుం ది. వే బ్రిడ్జ్ కాంటాల్లో యంత్రాల తూకం సరిగ్గా చూపి ంచకుండా, వ్యాపారులు రైతుల చెమ టోడ్చిన పంటను తక్కువ బరువుతో కొలుస్తు న్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఒక్కో లారీకి 30 నుండి 50 కిలోల వరకు తేడా చూపిస్తుం డడంతో అన్న దాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. పంట సేకరణ సీజన్ ప్రారంభమవు తుండటంతో ఈ తేడాలు మరింత పెరిగే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**తూనికల శాఖ అలర్ట్...**

ఇటీవల పలు ఫిర్యాదుల నేపథ్యంలో తూనికల శాఖ అధికారులు భువనగిరి, రాజా పేట, తుర్కపల్లి, మోత్కూరు రాజాపేట ఆలేరు ,వలిగొండ, రామన్న పేట అడ్డగూడూరు, వలి గొండ మండలాల్లో పర్యటి ంచి తూకం ప్రమాణాలకు విరుద్ధంగా పనిచేస్తున్న కొన్ని కేంద్రాలకు నోటీసులు, అల్టిమేటం జారీ చేసినట్లు విశ్వస నీయంగా తెలుస్తుంది. అక్రమ తూకాలను తక్ష ణం సరిచేయకపోతే లైసెన్స్ రద్దు, క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని అధికారుల హెచ్చ రికలు జారీ చేసినట్లు సమాచారం.కానీ రైతులు మాత్రం, ప్రతి సంవత్సరం ఇలాగే నోటీసులు ఇస్తారు, ఆ తర్వాత మళ్లీ పాత పరిస్థితి కొనసాగుతుందని రైతులు వాపోతున్నారు.

**లబోదిబో మంటున్న అన్నదాతలు..**

ధాన్యం, పత్తి తీసుకెళ్లినప్పుడు తూకం తేడా వస్తే వ్యాపారులతో వాగ్వాదాలు, సమయ నష్టం, రవాణా వ్యయం అన్నీ రైతులకే భారమ వుతున్నాయి.పది నెలల శ్రమ తర్వాత వచ్చిన పంటను తూకం వద్దే దోచుకుంటున్నారని అన్నదాతలు తమ గోడును వెళ్ళబోసుకుం టున్నారు. యంత్రం చెక్ చేస్తే తుకాల్లో తేడా వస్తోందని, అధికారుల ముందే చూపించాం,కానీ ఎవరూ పట్టించుకోవడం లేదనిఅంటూ మరి కొంతమంది రైతులు ఆరోపిస్తున్నారు.

**గుడ్లప్పగించి చూస్తున్న అధికార యంత్రాంగం**

తూనికల శాఖ అధికారుల తనిఖీలు కేవలం ఫార్మాలిటీగా మారాయని విమర్శలు వెల్లువెతు తున్నాయి. తూకం తేడా యంత్రాలతోనే కాదు, కొలత పత్రాల్లో కూడా ఉందని, కొందరు వే బ్రిడ్జ యజమానులు రాజకీయ నేతల అండతో నడుస్తున్నారని, అందుకే అధికారులకు చేతులు కట్టేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు.

**రైతుల నుంచి వ్యక్తం అవుతున్న డిమాండ్లు...**

జిల్లా వ్యాప్తంగా అన్ని వే బ్రిడ్జలను రీవేరిఫికేషన్ చేయాలి, తూకం రశీదు తప్పనిసరి చేయా లి, తేడా తూకం చూపించిన వే బ్రిడ్జలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని, వ్యాపారులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని,ఈసారి కూడా అధికారుల చర్యలు కాగితాలకే పరిమితం అయితే, వే బ్రిడ్జల ఎదుట ఆందోళనలు తప్పవని,మాకు న్యాయం జరిగే వరకు మోనం వహించే ప్రసక్తే లేదని కర్షకులు హెచ్చరిస్తున్నారు

**రాజీ కుదుర్చుకుంటారా.. రంగంలోకి దిగమంటారా..!**

తూనికల శాఖ నిజంగా చర్యలు తీసుకుం టుందా, లేక మళ్లీ రాజీ దారిన నడు స్తుందా..! అన్నదాతల చెమట విలువ కాపా డాలంటే అధికారులు గట్టిగా రంగంలోకి దిగా ల్సిందే. రాజి కుదుర్చుకుంటారా రంగంలోకి దిగమం టారా అని తూనికల కొలతల శాఖల పని చేసే కొంతమంది సిబ్బంది ఏకంగా వే బ్రిడ్జి కాం టాల ప్రదేశాల్లోనే కొనుగోలు కేంద్రాలుగా అడ్డా లుగా ఏర్పచుకొని అందిన కాడికి అన్నదాతలను నిలున దోచుకుంటున్నారన్న ఆరోపణలపై అధికార యం త్రాంగం సైతం మోనముద్ర ప్రదర్శిస్తుండడంతో అనేక ఆరోపణలు, విమర్శలు గుప్పుమంటున్నాయి.

## అందరి ఆమోదంతోనే అధ్యక్షుల ఎంపిక

**(మొదటి పేజీ తరువాయి..)**

కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల నియామకానికి గాను నియోజకవర్గాల స్థాయిలో నిర్వహించిన అభిప్రాయాల సేకరణ ఈనెల 20న ముగిసింది. నల్లగొండ జిల్లా ఎఐసిసి పరిశీలకుడు బిశ్వరంజన్ మహంతి, పిసిసి పరిశీలకుడు సంపత్ కుమార్ జిల్లాలోని ఆరు నియోజకవర్గాల లో అభిప్రాయాలను సేకరించారు. అధ్యక్ష పదవికి పోటీపడే ఆశావాహుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఆశావాహులతో ప్రత్యేక సమావేశము ఏర్పాటు చేసి ఒక్కొక్కరితో వేరువేరుగా మాట్లాడారు. అధ్యక్ష పదవి ఇస్తే పార్టీని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తారు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లో ఎలా ప్రచారం చేస్తారు, వ్యూహాలు ఏ విధంగా అమలు చేస్తారు, కార్యాచరణ ప్రణాళిక ఎలా రూపొందించి ముందుకు వెళ్తారు తదితర అంశాలను ఏఐసీసీ పరిశీలకులు అధ్యక్ష పదవికి పోటీపడే వారిని ప్రశ్నించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. ఆయా నియోజకవర్గాలలో అభిప్రాయ సేకరణ పూర్తి చేశారు. సూర్యాపేట జిల్లాలో నాలుగు నియోజ కవర్గాలు, నల్లగొండ జిల్లాలో ఆరు నియోజకవర్గాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండు నియోజకవర్గాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో ఏఐసీసీ పరిశీలకుడు సారత్ రౌత్ పార్టీ శ్రేణుల అభిప్రాయాలను సేకరించారు. కోదాడ, హుజూ ర్నగర్, తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవ ర్గాలలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో కలిసి సమావేశాలు నిర్వహించి అభిప్రాయాలను సేకరించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారిని పరిశీలకులుగా పంపి సమావేశాలు నిర్వహించి డిసిసి అధ్యక్షుల ఎంపికకు అభిప్రాయాలను సేకరించి కొత్త విధానానికి పార్టీ అధిష్టానం శ్రీకారం చుట్టింది. ఈసారి అధ్యక్షుల నియామకానికి ఏఐసీసీ కొన్ని నిబంధనలను అమలు చేస్తుంది. ముఖ్యంగా ఒకసారి అధ్యక్షుడిగా పనిచేసిన వ్యక్తికి రెండవసారి అధ్యక్ష పదవి ఇచ్చేది లేదని ఏఐసీసీ స్పష్టం చేసింది. దీంతో పలువురి ఆశావాహులపై నీళ్ల చల్లినట్లు అయ్యింది. ఇంతకుముందు డిసిసి అధ్యక్షులుగా పనిచేసినవారు ఆశలు వదులుకున్నారు. రెండవసారి తమకు అధ్యక్ష పదవి దక్కదని నిర్ణయానికి వచ్చారు. ముఖ్యంగా యువతకు, ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ, మహిళలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఎఐసిసి పరిశీలకులు ప్రకటించారు. సమర్థవంతమైన వ్యక్తులకు అధ్యక్షులు నియామకంలో స్థానం కల్పించనున్నారు. పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ, వివాదా రహితులకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఈసారి అధ్యక్షుల నియామకానికి కొత్త పద్ధతిని అమలు చేయడంతో ఆశావాహుల్లో నిరాశ నెలకొంది. గుజరాత్, మధ్యప్రదేశ్, ఝార్ఖండ్, ఉత్తరాఖండ్, పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాలలో అభిప్రాయాలను సేకరించి అధ్యక్షుల ఎంపిక చేసిన నేపథ్యంలో తెలంగాణలో కూడా అదే విధానాన్ని ప్రవేశపెట్టి ఏఐసీసీ అమలు చేస్తుంది. అభిప్రాయాల సేకరణ ముగిసిన నేపథ్యంలో ఇక అధ్యక్షుల ప్రకటన మిగిలిపోయింది. ఈ నెలాఖరు నాటికి అధ్యక్షుల పేర్లను ప్రకటించే అవకాశం ఉందని పార్టీ అధిష్టానం బోగట్టా. ఒక్కొక్క జిల్లా నుంచి ఆరుగురు పేర్లతో జాబితాలను సిద్ధం చేశారు. టీపీసీసీకి సమర్పించారు. టీపీసీసీ చర్చించి, పరిశీలన చేసి ముగ్గురి పేర్లను టీపీసీసీ ద్వారా ఏఐసీసీకి పంపినట్లు సమాచారం. అధ్యక్ష పదవులు దక్కని వారికి ఏఐసీసీలో స్థానం కల్పించేందుకు నిర్ణయించారు. కష్టపడి పని చేసే వారికి పార్టీ పదవులను ఇచ్చేందుకు అధిష్టానం సిద్ధంగా ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో క్రియాశీలకంగా పనిచేసే నాయకులను వదులుకునేందుకు టీపీసీసీ, ఏఐసీసీ లేదు. వారికి పార్టీ పదవులను కట్టబెట్టేందుకు నిర్ణయించింది. ఇది ఇలా ఉండగా సూర్యాపేట జిల్లాలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి పలువురు దరఖాస్తులు చేశారు. ప్రస్తుత అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనురాధ, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తండు శ్రీనివాస్ యాదవ్, అన్నపర్తి జ్ఞాన సుందర్, ధరావత్ వెంకన్న నాయక్, ఎరగాని నాగన్న, వీరమల్లు యాదవ్, అల్లం ప్రభాకర్ రెడ్డి మొత్తం 16 మంది దరఖాస్తులు చేసుకున్నారు.

ఇందులో ఆరుగురు పేర్లను ఎఐసిసి పరిశీలకులు పీసీసీకి పంపగా వారు ముగ్గురు పేర్లను ఏఐసీసీకి పంపారు. నల్లగొండ జిల్లాలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి 20 మంది వరకు దరఖాస్తులు చేసుకున్నారు. గుమ్మల మోహన్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య, టీపీసీసీ అధికార ప్రతినిధి కైలాష్ నేత, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్, దైద రవీందర్, రాజా రమేష్ యాదవ్, ఖాన్, చామల శ్రీనివాస్, సుంకర బోయిన నరసింహ యాదవ్, పోకల దాస్, బోళ్ళ వెంకటరెడ్డి, దూదిపాళ్ల వేణుధర్ రెడ్డి, ఎంఏ. సిరాజ్ ఖాన్, గుంజ రేణుక, తిప్పర్తి రుక్మారెడ్డి, సలీం, రామలింగం తదితరులు దరఖాస్తులు చేసుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా దరఖాస్తులు చేసుకునే ప్రక్రియ పూర్తి చేశారు. ఇక అధ్యక్షుల పేర్లను ప్రకటించడమే తరువాయి. ఇక వరుస ఎన్నికలు జరగనున్నాయి. ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపం చాయతీ, మున్సిపాలిటీలు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఎంపికకు ప్రక్రియ ప్రారంభించింది. పార్టీని జిల్లా స్థాయిలో మరింత బలోపేతం చేసి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడంతో పాటు అందరినీ కలుపుకుపోతూ, సమన్వయంతో పనిచేస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్లే వ్యక్తులకు అధ్యక్ష పగ్గాలను అప్పగించనున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. 6 గ్యారంటీలను ప్రవేశపెట్టి అమలు చేయడంతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి ఎన్నికల్లో పార్టీ ఆధిక్యతను నిలిపే వ్యక్తులకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవులను ఇవ్వనున్నారు. పార్టీ అధిష్టానం పక్కా ప్రణాళికతో అధ్యక్షుల నియామక ప్రక్రియ చేపట్టింది.

## కొండమల్లేపల్లిలో దారుణం

చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,బాపట్ల జిల్లా జనకవరం గ్రామానికి చెందిన కుంచాల రమేష్ తన భార్య నాగలక్ష్మి,కూతురు అవంతిక, కుమారుడు భువనసాయి లతో కలిసి మూడు సంవత్సరాల క్రితం బతుదెరువు నిమిత్తం కొండమల్లేపల్లికివచ్చి స్థానిక ఆర్టీసి బస్టాండ్ దగ్గర కిరాయి ఇంట్లో నివాసం ఉంటున్నారని,రమేష్ తాపీ మేస్త్రీగా పనిచేస్తున్నట్లు తెలిపారు.కాగా గతకొన్ని రోజులుగా భార్యాభర్తలమధ్య కుటుంబ గొడవలు తలెత్తినట్లు,ఈ క్రమంలో ఈ నెల 19వ తేదీ ఆదివారం దంపతులు గొడపడి,అనంతరం రమేష్ ఇంటినుండి బయటికివెళ్లి ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకోగా,అతని భార్య నాగలక్ష్మి(30) అదేరోజు రాత్రి క్షణికావేశంలో తన ఇద్దరు పిల్లలు కుమారుడు భువన్‌సాయి(9),కుమార్తె అవంతిక (7)లనుగొంతు నులిమిచంపి,చీరతో ఉరివేసుకుని చనిపోయినట్లు తెలిపారు.మరునాడు తెల్లవారినా, ఇంటినుండి ఎవరూ బయటికి రాకపోవడంతో ఇరుగుపొరుగువారు గమనించి చూడగా,తల్లి,పిల్లలు విగతజీవులుగా కనపించడంతో, పోలీసులకు సమా చారం అందించినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి,మృతురాలి తండ్రి తన్నీరు పెద్దరాములు ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని,దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వెల్లడించారు.

## యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

హుజూర్నగర్ పట్టణంలోని పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఈనెల 25న నిర్వహిస్తున్న అతి పెద్ద జాబ్ మేళా కార్యక్రమాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాజంలో ప్రస్తుతం నిరుద్యోగ సమస్య అతి పెద్ద సవాల్ గా మారిందన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ ఆస్తులను సైతం అమ్మి పిల్ల భవిష్యత్తు కోసం పెద్ద చదువులు చదివిస్తున్నారని తెలిపారు. చదివిన విద్యుత్ అనుగుణంగా వారికి ఉద్యోగాలు రాకపోవడంతో యువకులు తల్లిదండ్రులు ఎంతో ఉద్వేగానికి గురవుతున్నారని, యువతకు సరైన ఉద్యోగాలు రాకపోవడంతో ఈ విషయం తనకు కూడా బాధ కలిగించిందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలోని డీట్ (డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ), సింగరేణి కాలరీస్ సహకారంతో ఈ జాబ్ మేళాను దేశంలోనే భారీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ జాబ్ మేళాలో ఇప్పటికే 205 కంపెనీలు పాల్గొంటున్నాయని, మంగళవారం సాయంత్రం వరకు 9500 మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నెలకొని ఉన్న పరిశ్రమలు జాబ్ మేళాకు హాజరుకావాలని ఆయన కోరారు. ఉమ్మడి జిల్లాలోని సంబంధిత కంపెనీలను వ్యక్తిగత ఆసక్తితో వారిని ఆహ్వానిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల గ్రూప్ 1, గ్రూప్ టు ఉద్యోగ నియామక పత్రాలను అభ్యర్థులకు అందజేసిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా 70 వేల మంది ని ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమించినట్లు తెలిపారు. దీంతోపాటు ప్రైవేటు రంగాల్లో కూడా భారీ సంఖ్యలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని మంత్రి వివరించారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రిజిస్ట్రేషన్ కౌంటర్ల వద్ద, కంపెనీ స్టాల్స్ వద్ద ఇతర ప్రాంతాలలో స్థానిక నాయకులతో కమిటీలు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. జాబ్ మేళా నిర్వాహ న బాధ్యులైన అధికారులంతా ఇంకా ఎక్కువ కంపెనీలు పాల్గొనే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు. సమావేశంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ, డీట్ ప్రతినిధి వంశీ, సింగరేణి ప్రతినిధి చందర్, హుజూర్నగర్, కోదాడు ఆర్డీవోలు శ్రీనివాసులు, సూర్యనారాయణ, హుజూర్నగర్ సిఐ చరమందరాజు తో పాటు పలువురు జిల్లా అధికారులు, హుజూర్నగర్ పట్టణ, నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గొంతు కోసి.. నడిరోడ్డుపై మహిళ దారుణ హత్య

**(మొదటి పేజీ తరువాయి..)**

సంఘటన సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ ఎస్ మండలం ఏపూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొరివి బిక్షమమ్మ 40.తన భర్త కొరివి మల్లయ్య తో ఉన్న తగాదాను పెద్దల సమక్షంలో మాట్లాడి వస్తుండగా గ్రామం నడిబొడ్డున గుర్తు తెలియని వ్యక్తులువీధిలో నడిచి వస్తున్న బిక్షమమ్మ ను వెనుక నుండి కారుతో ఢీ కొట్టి కిందపడిన మహిళను దుండగులు కారు నుండి దిగి తన వెంట తెచ్చుకున్న కత్తితో భిక్షమమ్మ గొంతుపై దారుణంగా పొడిచి హత్య చేశారు. ఈ సంఘటనతో బిక్షమమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు భిక్షమమ్మ కు తన భర్త కొరివి మల్లయ్యకు గత కొంతకాలంగా గొడవలు కొన సాగుతున్నాయి. మృతురాలి భర్త మల్లయ్య లారీ డ్రైవర్ గా పనిచేస్తుండగా వారికి ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు భరత్ హైదరాబాదులో మెకానిక్ గా పని చేస్తుండగా చిన్న కుమారుడు ప్రవీన్ సూర్యాపేట లోచికెన్ సెంటర్ లో పనిచేస్తున్నాడు. మృతరాలు బిక్షమమ్మ ఇతరులతో అక్రమ సంబంధం ఉన్నదని భర్త మల్లయ్య కుటుంబ సభ్యులు తరచూ అనుమానం వ్యక్తం చేస్తూ మృతురాలతో గొడవ పడుతుండేవారు. ఈ విషయమై పెద్దలు పలుమార్లు పంచాయతీ లు చేసి సర్ది చెప్పినట్లు తెలిసింది. ఇటీవల సూర్యాపేటకు చెందిన ఒక దేశ గురువు మృతురాలు భిక్షమమ్మ తో చనువుగా ఉండడం కుటుంబ సభ్యులు దేశ గురువుతో పాటు భిక్షమమ్మ ను మందలించారు. తీరు మార్చుకొని భిక్షమమ్మ ను మంగళవారం తన భర్త మల్లయ్య పెద్దల సమక్షంలో మందలించేందుకు స్థానిక ఒక పార్టీ కార్యాలయానికి పిలిపించి మాట్లాడారు. పెద్దలు ఇరువురిని సముదాయించి పంపించిన కొద్దిసేపటికే బిక్షమమ్మ ఆ పార్టీ కార్యాలయ సమీపంలో దారుణ హత్యకు గురైంది.సమాచారం తెలుసుకున్న సూర్యాపేట డిఎస్పి ప్రసన్న కుమార్ సీఐ రాజశేఖర్ ఎస్ శ్రీకాంత్ గౌడ్, తో క్లూజ్ టీమ్ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. శవాన్ని సూర్యాపేట హాస్పిటల్ కు తరలించారు.భిక్షమమ్మ హత్యకు దారి తీసిన కారణాలను పోలీసులు విచాతీస్తున్నారు. మృతురాలి భర్త మల్లయ్య,కుటుంబ సభ్యులతో పాటు , దేశ గురువు ,వారి కుటుంబ సభ్యులను, మల్లయ్య అన్న కుటుంబ సభ్యుల పైన అనుమానాలు ఉన్నట్లు సమాచారం.

# వీరులారా.. వందనం

## ప్రజారక్షణలో పోలీసుల పాత్ర కీలకం జిల్లాలో ప్రారంభమైన అమరవీరుల దినోత్సవం వేడుకలు



*భువనగిరి ,అక్టోబర్ 21 (ప్రభాతవార్త):*

ఎక్కడ బాంబులు పేలినా... ఎక్కడ తుపాకులు గర్జించిన వెనక ముందు చూడకుండా దూసుకుపోతారు .శతృవులతో జరిగే పోరాటంలో తుది శ్వాస వరకు పోరాడుతారు .విధి నిర్వహణలో అసువులు బాసిన వీరులు వారు.. ఉగ్రవాదుల నుంచి దేశాన్ని రక్షి ంచే క్రమంలో తమ ప్రాణాల సైతం లెక్కచేయని నిర్భయవులు.. అలాంటి అమరవీరుల సేవలను స్మరించుకుంటూ నేటి నుంచి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పోలీస్ అమరవీరుల దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ప్రజారక్షణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుంది. నక్సలైట్ల, ఉగ్రవాదుల దాడుల్లో తాము తుది శ్వాస వరకు పోరాడి, ప్రాణాలుగా త్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పోలీస్ అమరవీరుల దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఆత్మకూరు, గుట్ట, జానకపురం తిరుమలగిరి సంఘటనలో అమరులైన వీరులు దేశ భద్రత కోసం ఎన్నో సవాళ్లను ఎదుర్కొని తమ ధైర్యాన్ని, నిబద్ధతను చూపారు. ఎక్కడ బాంబులు పేలినా, ఎక్కడ తుపాకులు గర్జించినా, శత్రువుల ముందు వెనక్కు కూడు చూడకుండా ముందుకు దూసుకుపోయే వీరులు, విధి నిర్వహణలో అసువులు బాసిన నిర్భయులు వారు.వీరి సేవల జ్ఞాపకార్థం జరుపబడుతున్న ఈ దినోత్సవంలో, పోలీసులు, కుటుంబ సభ్యులు, అధికారులు పాల్గొని అమరవీరుల గౌరవం అర్పించారు. ప్రత్యేక ప్రదర్శనలు, స్మరణ సభలు, అమరవీరుల కుటుంబాలకు సత్కారం వంటి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ వేడుకల ద్వారా రాష్ట్రంలో ప్రజారక్షణలో పోలీసుల త్యాగం, దేశ భద్రతకు వీరి అందించిన సేవలను గుర్తించి, సమాజం ముందు అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకోబడింది.ఉమ్మడి జిల్లాలో అమరులైన అమరవీరులు వీరే...విధి నిర్వహణలో అసువులు బాసిన వీరులు వారు .ఉగ్రవాదుల నుంచి దేశాన్ని రక్షి ంచే క్రమంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తుది శ్వాస వరకు పోరాడి అమరులైన అమరవీరుల జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ నేడు ప్రభుత్వం లాంఛనంగా పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలను ఘనంగా ప్రారంభించింది.యాదాద్రి భువనగిరి జిల్లాలో...నక్సలైట్లు, ఉగ్రవాదుల దాడుల్లో యాదాద్రి భువనగిరి జిల్లాలో 15 మంది పోలీసులు అమరులయ్యారు. 1998 అక్టోబర్ 10వ తేదీన యాదగిరిగుట్టపోలీస్ స్టేషన్పై పీపుల్స్వార్ టిఫిన్ బాంబుతో జరిపిన దాడిలో విధుల్లో ఉన్న కానిస్టేబుల్స్ బి.శ్రీనివాసులు, ఎస్.వెంకటరత్నంఅమరులయ్యారు. 2006 ఆగస్టు 18న ఆత్మకూర్ (ఎం) పోలీసుస్టేషన్పై నక్సలైట్లు దాడి చేశారు. ఈ సంఘటనలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ చాందాపాషా, ఏఎస్ఐ సుల్తాన్ మొయినొద్దీన్,కానిస్టేబుల్ కరీం, హోంగార్డు లింగయ్యప్రాణాలొదిలారు. ఈ సంఘటన రాష్ట్రస్థాయిలోనే ఒక సంచలనంగా మారింది.2015 ఏప్రిల్ 4న మోత్కూరు మండలంజానకీపురంలో సిమి ఉగ్రవాదులు జరిపినకాల్పుల్లో ఆత్మకూరు(ఎం) ఎస్ఐ సిద్ధయ్య,కానిస్టేబుల్ చౌగోని నాగరాజు వీర మరణంపొందారు. సెమీ ఉగ్రవాదులను అంత మోదించడానికి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎదురొడ్డి పోరాడి అమరులైన అమరవీరుల త్యాగాలు నేడు చరిత్రలో లిఖించబడ్డారు.ఆలేరులో నక్సలైట్ల కాల్పుల్లో కానిస్టేబుల్ఎస్.లక్ష్మీ నారాయణ, సంస్థాన్నారాయణపురంలో కానిస్టేబుల్ లక్ష్మయ్య, పి.ప్రసాద్, చౌటుప్పల్ పరిధిలో కానిస్టేబుల్ ఎండీ లతీఫ్, హెడ్ కానిస్టేబుల్ సయ్యదిజిలాని,వలిగొండ పోలీసు స్టేషన్ కు చెందిన కానిస్టేబుల్ జి.శ్రీరాంరెడ్డి,భూదాన్పోచంపల్లి పోలీసు స్టేషన్ కు చెందినఎండీ అహ్మద్ మొయినొద్దీన్ నక్సలైట్లకాల్పుల్లో అమరులయ్యారు.సూర్యాపేట జిల్లాలో...విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ నక్సలైట్ల తూటాలకు ఎదిరొడ్డి పోరాడి ఎంతోమంది పోలీసులు అమరులయ్యారు.సూర్యాపేటలోని హైటెక్ బస్టాండ్లో 2015ఏప్రిల్ 1వ తేదీన సిమీ ఉగ్రవాదులు తుపాకులతో పోలీసులపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో కానిస్టేబుల్ మెట్టు లింగయ్య, హోంగార్డుమహేష్ అక్కడికక్కడే మృతి చెంది అమరుయ్యారు. సీఐ మొగలయ్య తూటాల బారినపడిగాయాలతో బయటపడ్డారు. 2007 జులై 7న తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పై 40మంది నక్సల్స్ వచ్చి పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఈ క్రమంలో డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ శ్రీరాంరెడ్డి, మరో హెడ్ కానిస్టేబుల్ బడేసాబ్ లు నక్సల్స్ జరిపిన అమరులు అయ్యారు. అనంతరంస్టేషన్లో ఉన్న ఆయుధాలను లూటీ చేశారు. 2003 జూన్ 16న చింతలపాలెం మండలంలోకూంబింగ్ ముగించుకొని నెమిలిపురి రోడ్డులోపోలీస్ జీపు వస్తుంగా నక్సల్స్ మందుపాతపేల్చారు. ఈ ఘటనలో రిజర్వ్ ఎస్ఐ గోర్ల గంగారాం, కానిస్టేబుళ్లు గుగులోతు శంకర్ నాయక్, చెన్నకేశవులు మృత్యువాత పడ్డారు. ఇలా ఎంతోమంది ఉమ్మడి జిల్లాలో నక్సలైట్లను ఎదుర్కొని తుపాకి తోటాలకు బెదరకుండా పోరాడే అమరులైన పోలీసు అమరవీరుల త్యాగాలు వేల కట్టలేము.నల్గొండ జిల్లాలో...మావోయిస్టులతో జరిగిన పోరాటంలో జిల్లాకుచెందిన 15 మంది పోలీసులు అమరులయ్యారు. వారిలో ఎం.ఏ.ఖలీం, ఎస్.శేఖర్రెడ్డి, కె. లక్ష్మయ్య,జి.వెంకటేశ్వర్లు, సోమనర్సయ్య, నవోద్ రెడ్డి, కృష్ణారావు, శంకర్, జి.గంగారాం, శంకర్ నాయక్,చెన్నకేశవులు, జిలాని, సత్తయ్య, సుల్తాన్ మోయినోద్దీన్, కరీంలుమావోయిస్టుల ఆపరేషన్లో అమరులయ్యారు.



## నేరాలు-దారుణాలు

## మేళ్లచెరువులో జరిగిన రోడ్డు ప్రమాదం



*మేళ్లచెరువు,అక్టోబర్21,(ప్రభాతవార్త):*

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు అయిన ఘటన మేళ్లచెరువు మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకున్నది.ఎస్సై పరమేష్ తెలిపిన వివరాలను బట్టి...మేళ్లచెరువు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన యువకుడు భైరవంగు కళ్యాణ్ స్వగ్రామం నుండి బైక్ పై వస్తూ మేళ్లచెరువు కోదాడ మెయిన్ రోడ్ పైకి ఒక్కసారిగా వచ్చాడు.బైక్ అదుపు తప్పి అటుగా వెళ్తున్న లారీ కిందకు దూసుకెళ్లింది.లారీ వెనుక చక్రాల క్రింద పడిపోవడంతో కళ్యాణ్ కు తీవ్రగాయాలు అయ్యాయి.బైక్ నుజ్జునుజ్జయింది.యువకుడికి మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలించారని,కళ్యాణ్ తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కల్లుగీత కార్మికుల హక్కులను సాధిస్తాం



*గరిడేపల్లి, అక్టోబర్ 21, (ప్రభాతవార్త :*

కల్లుగీత కార్మికుల హక్కులను సాధించేందుకు కృషి చేస్తామని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మద్ది అంజిబాబు అన్నారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో మంగళవారం జరిగిన మండల కల్లుగీత కార్మిక సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతామని వాటిని సాధించే వరకు విశ్రమించమని ఆయన అన్నారు. గీత కార్మికులకు అందించాల్సిన, పెండింగ్ లో ఉన్న ఎక్స్గ్రేషియా వెంటనే అందించాలని కోరారు. దీంతోపాటు పింఛన్లు, బైకులు, రక్షణ మోకులు గీత కార్మికులకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. గీత కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 27న తుంగతుర్తి లోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర గార్డెన్లో జరిగే జిల్లా మహాసభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నుకున్న గరిడేపల్లి మండల గీత కార్మిక సంఘం కమిటీని ఆయన ప్రకటించారు. గరిడేపల్లి మండల కల్లుగీత కార్మికుల సంఘం అధ్యక్షులుగా మండవ సైదులు, ప్రధాన కార్యదర్శిగా బుల్లెపల్లి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా గుండు శంభయ్య తో పాటు కమిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంఘం ఉపాధ్యక్షులు తుమ్మల సైదయ్య, జెర్రీ పోతుల కృష్ణ, మండల ఉపాధ్యక్షులు యమ గాని వెంకన్న, సహాయ కార్యదర్శి నర్సిం గ్ వెంకన్న, కమిటీ సభ్యులు బత్తిని యుగంధర్, బండి తిరపయ్య, చామకూరి సైదులు, కారింగుల మోహన్, వెంకన్న, నాగేశ్వరరావు, లక్ష్మయ్య, ధనం మూర్తి, పుల్లయ్య, నరసయ్య, హుస్సేన్, జానయ్య, సైదులు, రామ నర్సయ్య, మల్లయ్య, రాములు,బిక్షం,నారాయణ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయంలో ఆకాశ దీపోత్సవం

*నేరేడుచర్ల అక్టోబర్ 21 (ప్రభాతవార్త*

నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో కార్తీకమాసం ప్రారంభం సందర్భంగా మంగళవారం సాయంత్రం అత్యంత వైభవంగా ఆకాశ దీపోత్సవాన్ని నిర్వహించారు. వేద పండితులు ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో భక్తి శ్రద్ధలతో సాంప్రదాయ సిద్ధంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. మహిళలు ధ్వజను సంబంధం దీపాలు వెలిగించారు. ఆకాశదీపంలో భక్తులు నువ్వుల నూనె వేసి పుష్పాలను అలంకరించారు. అనంతరం ఆకాశదీపాన్ని ధ్వజస్తంభం పైకి ఎక్కించారు. ఈ పూజ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు

# జాబ్ మేళా విజయవంతం చేయడానికి అందరూ కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

*హుజూర్ నగర్ టౌన్, (ప్రభాత వార్త :*

ఈనెల 25న హుజూర్ నగ ర్ పట్టణంలో నిర్వహించే జాబ్ మేళాకు వచ్చే నిరుద్యోగ యువ తీ యువకులకు, వారి సహాయ కులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ నిర్వాహకు లకు, సంబంధిత అధికారులకు సూచించారు. ఈ నెల 25 న నిర్వహించే జాబ్ మేళా ఏర్పాట్ల పై హుజూర్ నగర్ పట్టణంలోని పెర్ల్ ఇన్ఫినిటీ ఇంట ర్ నేషనల్ స్కూల్ లో మంగళ వారం జిల్లా ఎస్పి కె నరసింహాతో కలిసి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఏర్పాట్లను పరిశీలించి అనంతరం సంబంధిత అధికార లతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ మేళాకు వచ్చే అభ్యర్థుల సౌక ర్యం కొరకు కోదాడ, మిర్యాలగూ డ మెయిన్ రోడ్డు నుండి అప్రోచ్ రోడ్లను సిద్ధం చేయడంతో పాటు జాబ్ మేళా ప్రాంగణానికి సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని హుజూర్ నగర్ మున్సి పల్ కమిషనర్ కి సూచిం చారు. జాబ్ మేళాకు వచ్చే అభ్యర్థులు స్వర్ణ వేదిక ఫంక్షన్ హాల్ లో రిజిస్ట్రేషన్ కౌంటర్స్ ఏర్పాటు వద్ద రిజి స్ట్రేషన్ చేయించుకోవాలని



అనంతరం పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్ నేషనల్ స్కూల్ లో కంపెనీల స్టాల్స్ వద్దకు రావాలని ప్రతి అభ్యర్థి 5 కంపెనీల ఇంట ర్వ్యూ కు హాజరు అయ్యేందుకు అవకాశం ఉంటుందని అందుకే ప్రతి ఒక్కరు 5 రెస్యూమ్ లు తమ వెంట తీసుకొనిరావాలని నిరుద్యోగ యువతీ యువకు లను ఈ సందర్భంగా కోరారు. కంపెనీ స్టాల్స్ వద్ద జాబ్ మేళాకు వచ్చే అభ్యర్థులు వెయి టింగ్ చేయుటకు కుర్చీలు ఏర్పా టు చేస్తున్నట్లు తెలిపారు స్వర్ణ వేదిక ఫంక్షన్ హాల్ లో రిజిస్ట్రే షన్ కౌంటర్ లు, ప్రక్కన ఉన్న బహిరంగ స్థలంలో టిఫిన్, భోజనం ఏర్పాటు చేశామని అక్కడ అన్ని వసతులు పూర్తి చేసే విధంగా పనిచేయాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ ను ఆదేశించారు. కంపెనీ నిర్వా హకులకు, వాలంటీర్లకు ఐడి కార్డులు జారీ చేయాలని, అభ్య ర్థుల కొరకు, ఇక్కడ జిరాక్స్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సూచనలు చేశారు.ఐ టి, ఫార్మా,





బ్యాంకింగ్, ఇండ స్ట్రీ స్ రంగాల వారీగా అభ్యర్థులు ఆందోళన పడకుండా ఎవరు దేనికి అర్హత ఉన్నారో ఓపికతో రిజిస్ట్రేషన్ కౌంటర్ దగ్గరే సంబం ధిత నిరుద్యోగ యువతకు తెలి యజేయాలని నిర్వాహకులకు సూచించారు. జిల్లా ఎస్ పి కె నరసింహ మాట్లా డుతూ గ్రామ పోలీస్ ల సహకా రం తో జాబ్ మేళా పై ప్రచారం చేస్తూ వచ్చే అభ్యర్థులకు ఎలాం టి ట్రాఫిక్ సమస్య లేకుండా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డి ఈ ఈ ట్ ప్రతినిధి వంశీ, సింగరేణి ప్రతినిధి చంద ర్,ఆర్డీఓ లు శ్రీనివాసులు, సూర్య నారాయణ, జిల్లా ఉపాధి కల్ప నా అధి కారి శంకర్,జి ఎం ఇండ స్ట్రీస్ సీతారాంనాయక్,డి పి ఓ యాదగిరి, డి ఈ ఓ అశోక్, డి ఐ ఈ ఓ భాను నాయక్, ము న్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పశువుల సంచారంతో పట్టణ ప్రజల పరేషాన్

**కోదాడ టౌన్,అక్టోబర్ 21,ప్రభాతవార్త:** కోదాడ పట్టణంలో స్వేచ్ఛగా రహదారులపై సంచరిస్తున్న గోవులతో పట్టణ ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పశువులు పట్టణంలోని ప్రధాన రహదారి తో పాటు వీధుల్లో సైతం సంచరించడంతో పలువురు గాయాల పాలైన సంఘటనలు చోటు చేసుకున్న సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. రోడ్డుపై స్వేచ్ఛగా విహరిస్తున్న పశువులు తమ ఆహార అన్వేషణలో భాగంగా రోడ్డు వెంట ఉన్న తోపుడు బండ్లపై పండ్లు కూరగాయలను తినేందుకు చేసిన ప్రయత్నంలో ఆయా బండ్ల యజమానుల చేతులలో దెబ్బలు తినవలసిన పరిస్థితి చోటుచేసుకుంది. వీటికి తోడు రోడ్ల వెంట వివిధ ఆహార పదార్థాల విక్రయితలు పండ్ల బండ్ల విక్రయితలు తమ వ్యర్థాలను రోడ్ల వెంట పోయడంతో వాటిని తినే క్రమంలో వచ్చే వారికి అడ్డుపడుతూ ఇబ్బందులు కలిగిస్తున్నాయి. కొన్నిసార్లు ప్రధాన రహదారిపైనే పశువులు విశ్వమించడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ పశువులకు యజమానులు ఎవరన్నది కొందరికి మాత్రమే తెలవడంతో తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలి అర్థం కావటంలేదు. పట్టణంలోనే నివసిస్తూ తమ ఇళ్ల వద్ద సౌకర్యాలు లేకపోవడంతో పశువులను రోడ్లపైకి స్వేచ్ఛగా వదిలేసినారు. దీని తోడు ఆయా పశువులు తమ ఆహారాన్ని అవే సమకూర్చుకోవడంతో ఆర్థిక భారం తప్పిందని భావిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ పశువులు సంచారంతో పలువురు



పాదచారులతో పాటు ద్విచక్రవాహనదారులు కూడా ప్రమాదాలకు గురైనప్పటికీ అధికారులు ఈ పశువుల సంచారాన్ని నివారించడంలో నిరక్ష్యం వేయిస్తున్నారని పలువులు విమర్శిస్తున్నారు. రోడ్లపై స్వేచ్ఛగా సంచరించే ఈ పశువులను పట్టణంలోని పశువుల సంతలో నిలిపి సంబంధిత యజమాల ను విచారించి వారికి అందించి మరో మారు స్వేచ్ఛగా వాటిని తిరగకుండా చూడాలని పలువులు మున్సిపల్ అధికారులను పట్టణ పోలీసులను కోరుతున్నారు. సదరు పశువులను తీసుకునేందుకు ఎవరు ముందుకు రానీ పక్షాన పశువులను సమీపంలోని గోశాలకు తరలించాలని గో ప్రియులు కోరుతున్నారు.

## ఘనంగా దీపావళి పండుగ



**చిలుకూరు అక్టోబర్ 21 ప్రభాతవార్త:** చిలుకూరు మండలంలో దీపావళి పర్వదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో ప్రజలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. వేకువజాము నుండి దేవాలయాలలో కుటుంబ సభ్యులతో పూజలు నిర్వహించారు. బాణా సంచాలు కాల్చుతూ కుటుంబ సభ్యులతో బంధువులతో కలిసి ఆనందోత్సవాలతో దీపావళి పండుగ వేడుకలను జరుపుకున్నారు. మహిళలు తమ తమ ఇళ్ళ ముందు దీపాలు వెలిగించి తులసి పూజలు వరలక్ష్మి వ్రతాలు చేశారు. రాత్రి సమయంలో వీధులన్నీ దీపాలకాంతితో వెలిగిపోయాయి. ఈ సందర్భంగా తహసిల్దార్ ధ్రువ కుమార్, ఎంపీడీవో గిరిబాబు లు మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామాభివృద్ధికి యువత ఐక్యతా రాగం

నడిగూడెం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:




మండలంలోని సిరిపురం గ్రామ అభివృద్ధికి యువకులు ఐక్యమయ్యారు. మంగళవారం సమావేశమై గ్రామాభివృద్ధి తీసుకోవలసిన చర్యలను చర్చించారు. ప్రణాళికా బద్ధంగా గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని యువకులు నిర్ణయించారు. గ్రంథాలయం ఏర్పాటుతోపాటు ప్రజలకు అవసరమైన పనులను చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నారు. గ్రామంలోని యువకులంతా ప్రతి ఒక్కరి సహకారాన్ని తీసుకొని ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. ప్రత్యేక అధికారుల పాలనలో పలుసమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడంతో యువకులంతా ఈ నిర్ణయానికి వచ్చారు. యువకులు తీసుకున్న నిర్ణయాన్ని గ్రామస్తులు హర్షిస్తున్నారు. త్వరలో కమిటీవేసి కార్యాచరణను ప్రారంభించనున్నారు.

## గాలికుంటు టీకాలను సద్వినియోగం చేసుకోవాలి



**మునగాల ,అక్టోబర్ 21, ప్రభాతవార్త:** పశు పెంపక దారులు గాలికుంటు టీకాలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ డి . శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని జగన్నాథపురం లో గాలికుంటు టీకాలపై వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశు పోషణలో మెలకువలతో ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో రేపాల పశువైద్యాధికారి డా. బి మమత ,పి ప్రమీల ,గోపాలమిత్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి వేడుకలు

మునగాల, అక్టోబర్ 21, ప్రభాతవార్త:



దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండ్లలో మహిళలు భక్తిశ్రద్ధలతో లక్ష్మీదేవి పూజలు చేశారు. దీపావళికి పుట్టింటికివచ్చిన ఆడపడుచులతో ఇల్లు ఒక్కసారిగా కళకళలాడి పోయాయి. సాయంత్రం మహిళలు దీపాలువెలిగించి ఇంటిని కాంతులమయంగా చేశారు. అనంతరం పిల్లలు, పెద్దలు బాణసంచాలు కాలుస్తూ సందడి వాతావరణంలో వేడుకలు నిర్వహించారు. ఈ దీపావళి వేడుకలు మండల వ్యాప్తంగా భారీగా జరుపుకున్నారు.

## జాబ్ మేళా పోస్టర్లు ఆవిష్కరణ

మునగాల , అక్టోబర్ 21, ప్రభాతవార్త :




ఈ నెల 25 న హుజూర్‌నగర్ పట్టణం లో రాష్ట్రమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ సరిత కోరారు. మునగాల తాసిల్దార్ కార్యాలయం లో మెగా జాబ్‌మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత నిరుద్యోగుల కొరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబ్ మేళా పై మండలము లోని ప్రతి గ్రామంలో విస్తృత ప్రచారం చేయాలని జిపి ఓ లకు సూచించారు. 150 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొంటున్నాయన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ సీనియర్ అసిస్టెంట్ స్వప్న, ఆర్ఐ మంజుల పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి పర్వదిన వేడుకలు

నడిగూడెం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

మండలంలో దీపావళి పర్వదిన వేడుకలను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేకువజామున తలంటు స్నానాలను ఆచరించి దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్త దుస్తులను ధరించారు. బాణాసంచా కాల్చారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో ఆనందోత్సాహాలతో పండుగ వేడుకలను నిర్వహించారు. మహిళలు గృహాల ముందు దీపాలను వెలిగించారు. మహాలక్ష్మి పూజలను వ్రతాలను అత్యంత భక్తుశ్రద్ధలతో చేపట్టారు. మండలంలోని వివిధ గ్రామాలలో దీపావళిశోభ సంతరించుకుంది. రాత్రివేళల్లో వీధులన్నీ దీపాల కాంతితో దర్శన మిచ్చాయి. ప్రజలు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## కోదాడ



## జాబ్ మేళా పోస్టర్లు ఆవిష్కరణ

నడిగూడెం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:



ఈ నెల 25న హుజూర్‌నగర్ పట్టణంలో రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే మెగాజాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ రామకృష్ణారెడ్డి కోరారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లు చింతలపాటి వాణి, విజయ నాయక్ లతో కలిసి మెగా జాబ్‌మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు ప్రత్యేక చొరవతీసుకొని ఈ ప్రాంత నిరుద్యోగుల కొరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబ్ మేళా పై మండలములోని ప్రతి గ్రామంలో విస్తృత ప్రచారం చేయాలని జిపిఓ లకు సూచించారు. 150 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గోపాలరావు, పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి



**అనంతగిరి, అక్టోబర్ 21, ప్రభాతవార్త:** ఈనెల 25న రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సారథ్యంలో హుజూర్‌నగర్ పట్టణం నందు నిర్వహించే మెగా జాబ్‌మేళాను మండల నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాసరెడ్డి ఓ ప్రకటన ద్వారా తెలిపారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సహకారంతో హైదరాబాద్ వెళ్లకుండానే హుజూర్‌నగర్ కోదాడ నియోజకవర్గ యువకులకు 150 ప్రైవేట్ సంస్థల నుండి సుమారు 2 వేల నుండి 5వేల ఉద్యోగ అవకాశం కల్పించడం సంతోషకరమన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో యువతి, యువకులు ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మిగిలి పోయారని అన్నారు. ఉత్తమ్‌దంపతుల ముందు చూపుతో రెండు నియోజకవర్గాల్లో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాన్ని కల్పించేందుకు జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగులు కావాల్సిన పత్రాలతో హుజూర్‌నగర్ పట్టణం సకాలంలో చేరుకొని మెగా జాబ్‌మేళా లో పాల్గొనాలని కోరారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

నడిగూడెం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:




మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డి. శ్రీనివాసరావు శిబిరాన్ని సందర్శించి పరిశీలించారు. టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం విజయవంతం చేయాలని సూచించారు. పశువులకు వ్యాధి సోకకుండా జిల్లా వ్యాప్తంగా టీకాలు వేసే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు ఇచ్చారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం పశు వైద్యాధికారి అఖిల, సిబ్బంది పాల్గొన్నారు.

# కుల దురహంకార హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 21:**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలం గేర్రె గ్రామంలో తన కుమారుడు గిరిజన యువతిని కులాంతర వివాహం చేసుకున్నాడని కోడలు 9 నెలల నిండు గర్భావతి తలండి శ్రావణి రాణిని అత్యంత క్రూరంగా హత్య గావించిన శివార్ల సత్తయ్యను కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను డిమాండ్ చేశారు. మంగళవారం హాలియా లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తలండి శ్రావణిరాణి ఎదురు ఇంట్లో ఉంటున్న శివార్ల శేఖర్ ను ఏడాది క్రితం కులాంతర వివాహం చేసుకుంది తన కుమారుడు శేఖర్ శ్రావణి రాణిని వదిలేసి రావాలని ఆమె ఒక గిరిజన మహిళా కులం తక్కువ మహిళ కాబట్టి తక్షణమే వదిలేయాలని పలుమార్లు కొడుకును బెదిరించాడు. అయినప్పటికీ శేఖర్ శ్రావణి రాణితోటే ఉంటూ ఆమె తల్లి ఇంట్లోనే నివాసం ఉంటున్నారు. శ్రావణి రాణి కుటుంబ సభ్యులు లేని సమయంలో చూసిన శేఖర్ తండ్రి సత్తయ్య అత్యంత క్రూరంగా గొడ్డలితో నరికి చంపాడు. నిండు గర్భవతి అనే కనీస మానవీయ కోణాన్ని కూడా విస్మరించి హత్యగావించాడు, రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు రోజురోజుకీ పెరిగిపోతున్నప్పటికీ ప్రభుత్వం కులాంతర వివాహితులకు రక్షణ చట్టం చేయడంలో ఘోరంగా విఫలమవుతుందని అన్నారు. కుల దురహంకార హత్యలన్ని ప్రభుత్వ హత్యలుగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఆమెను హత్య చేసిన సత్తయ్య తన కుమారుడు కుమార్, కోడలు కవిత ఈ హత్యలో పాత్రధారులం దరిని కఠినంగా శిక్షించాలని కులాంతర వివాహిత రక్షణ చట్టం చేయడం ద్వారా కులదురహంకార హత్యలను నివారించడానికి ప్రయత్నించాలనీ, ఈ కుల దురహంకారహత్యను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దుబ్బ రాంబాబు, కేతేపల్లి మురళి, కేతేపల్లి ప్రసాద్, కొండల్, వెంకన్న.. తదితరులు పాల్గొన్నారు.



# నాగార్జున సాగర్ వార్త

# ప్రజలందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

**ఎస్సై సాయి ప్రశాంత్**

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 21:**



ప్రజలందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి భద్రంగా ప్రయాణించాలని హాలియా ఎస్సై సాయి ప్రశాంత్ అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు మంగళవారం హాలియా పోలీస్‌స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్‌నిర్వహించారు. ఈ డ్రైవ్ లో పరిమితికి మించి కూలీలను ఎక్కించుకున్న నాలుగు ఆటోలకు ఇన్సూరెన్స్, లైసెన్స్ లేవని గుర్తించి సీజ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణికులు తీసుకువెళ్లే వాహనాలపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. వేములపల్లి మండలం తిమ్మారెడ్డిగూడెం చెందిన కొండ శీను, నిడమనూరు మండలం బంకాపురం గ్రామానికి చెందిన పులిమేల శీను, అనుముల మండలం ఇబ్రహీంపేటకు చెందిన మర్రి శంకర్, కొత్తపల్లి గ్రామానికి చెందిన కట్ల కోటేష్ ఆటోలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

# నాగార్జునసాగర్ నడిరోడ్డు పైన బాణాసంచ విక్రయం రక్షణ చర్యలు శూన్యం

**బాణసంచావిక్రయాలకు అనుమతులు ఉన్నట్లా లేనట్లా**

**నాగార్జునసాగర్, ప్రభాతవార్త, అక్టోబర్ 21:**

నందికొండ మున్సిపాలిటీలో బాణసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి అని, అనుమతి లేకుండా బాణసంచా నిల్వచేసి అమ్మకాలు సాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేస్తున్నా అధికారుల మాటలు లెక్క చేయకుండా నందికొండ మున్సిపాలిటీలోని స్థానిక హిల్ కాలనీ, పైలాన్ కాలనీలో నడిరోడ్డు పైన టెంట్లు వేసి మరి విక్రయాలు కొనసాగిస్తున్నారు. బాణసంచా విక్రయాలకు అనుమతి లేకుండానే వ్యాపారం, కొనసాగిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. లక్షల రూపాయల విలువ చేసే బాణసంచా నిల్వచేసి అధికారులను మచ్చిక చేసుకొని గుట్టు చప్పుడు కాకుండా వ్యాపారం కొనసాగిస్తారని సమాచారం. బాణాసంచా విక్రయం అనేది సంబంధిత శాఖ అధికారుల అనుమతి తీసుకుని ఊరి చివర ఒక ప్రాంతాన్ని ఎన్నుకుని ఆ ప్రాంతంలో అమ్మకాలు సాగించాల్సి ఉంది కానీ నందికొండ మున్సిపాలిటీలో వ్యాపారస్తులు అవేవీ మాకు పట్టవు అన్నట్లు నడిరోడ్డుపైనే టెంట్లువేసి మరీ విక్రయాలు సాగిస్తూ ఉంటే పొరపాటున ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే దానికి ఏ అధికారి బాధ్యత



వహిస్తారని స్థానిక అధికారులు అప్రమాదకరమైన బాణాసంచాలు విక్రయించే వ్యాపారులకు అండదండగా ఉంటారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఐదుకేజీల బరువైన బాణసంచా నిల్వచేసుకునేందుకు ఎటువంటి అనుమతులు అక్కర్లేదు. అంతకు మించితే కచ్చితంగా పోలీసులు, అగ్నిమాపక, విపత్తు నిర్వహణ శాఖల నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. మున్సిపాలిటీలో అక్రమ బాణాసంచా విక్రయం జరుగుతుందా లేక అన్ని రకాల అనుమతులతోనే వ్యాపారం కొనసాగిస్తున్నారా అనేది అధికారులు తెల్చాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# బుద్ధ వనంలో ఘనంగా ధమ్మ దీపోత్సవం

**నాగార్జునసాగర్, ప్రభాతవార్త, అక్టోబర్ 21 :**



నాగార్జునసాగర్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనం ప్రాజెక్టులో ధమ్మ దీపోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించామని బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు. వేలకుపైగా దీపాలతో అలంకరించిన బుద్ధ వనంలో మంగళవారం సాయంత్రం ఎంట్రన్స్ ప్లాజా లోని అశోక ధర్మచక్రం వద్ద ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిఏసిఐ చైర్మన్ రతన్ దీప్ కాంబ్లేమొదటి దీపాన్ని వెలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి చెడులను విశ్లేషించి మంచిని మాత్రమే స్వీకరించే నైతికను జీవన విధానంగా బోధించిన బుద్ధుని మార్గం ఆచరణీయమని ధమ్మ దీపోత్స వ నేపథ్యాన్ని వివరించి ఇక ముందు కూడా క్రమం తప్పకుండా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు బౌద్ధాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కామ్రేడ్ జిల్లేపల్లి నెహ్రూ మృతి సిపిఎం పార్టీకి తీరనిలోటు

**మునగాల, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని తాద్వాయి గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు జిల్లేపల్లి నెహ్రూ (65) అనారోగ్యంతో మృతి చెందటం సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. మృతదేహానికి ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. నెహ్రూ వారసత్వాన్ని కొనసాగిస్తూ ఎర్రజెండా పక్షాన దళిత గిరిజనులకు భూములు పంచటం లో తనదైన శైలిలో పాత్ర పోషించిన తీరు మరువలేనిదని ఆయన కొనియాడారు. మృతుడు కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కామ్రేడ్ జిల్లేపల్లి నెహ్రూ అంతిమ యాత్ర లో కళాకారుల ఆటపాటలతో ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాలు డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం సీనియర్ నాయకులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు కోట గోపి, బచ్చలకూర స్వరాజ్యం, సైదాముత్యాలు, దేవరం వెంకటరెడ్డి, గోపిని రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య, మాతంగి బసవయ్య, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, సోమవంగు గోపి, జిల్లేపల్లి శీను, ప్రజా కళాకారులు కోట వీరాస్వామి, కుడుముల కొండల్, నెమ్మాది మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# జాలలో ఉచిత గాలికుంటు నివారణ టీకాలు

**రాజాపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**



రాజాపేట మండలం జాల గ్రామంలో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ యం. చంద్రారెడ్డి మాట్లాడుతూ పాడి రైతు సోదరులందరూ పాడిపశువులకు, దూడలకు గాలికుంటు టీకాలు తప్పకుండా ఇప్పించుకోవాలన్నారు. గాలికుంటువ్యాధి వలన ఆర్థికంగా నష్టపోతున్నారని, ఆవుల్లో, గేదెల్లో ఈ వ్యాధి వలన పాల ఉత్పత్తి తగ్గి, మేత తినకపోవడం, జ్వరంతో బాధపడడం, మాడు గేదెలు, ఆవులు ఈడ్చుకు పోవడం, పనిచేసే ఎద్దులు, కోడెదూడలు పనిచేసే సామర్థ్యం తగ్గిపోవడం జరుగుతుందన్నారు. రైతులందరూ పప్పు జాతి పశుగ్రాసాలు సాగు చేసుకుంటే దాణ ఖర్చు తగ్గి, పాల ఉత్పత్తి పెరిగి రైతుకు ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది తిప్పర్తి, శ్రీకాంత్, అజయ్ కుమార్ బర్మా వరుణ్, మాజీ సర్పంచ్ గుంటి మధుసూదనరెడ్డి, పాడిరైతులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంట్లో బంగారం చోరీ

**రాజాపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**

రాజాపేట మండలం సోమారం గ్రామానికి చెందిన మార్క నరసింహులు ఇంట్లో బంగారం చోరీ అయింది. సోమవారం రోజున బంధుమిత్రులు ఇంటికి వెళ్లి తిరిగి వచ్చేసరికి తమ ఇంటిలో చోరీ జరిగినట్లు గ్రహించి సమాచారాన్ని స్థానిక పోలీసులకు అందజేశారు. రెండు తులాల బంగారం చోరీ అయినట్లు తెలిపారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రశంసా పత్రం అందుకున్న ప్రభాకర్

**రాజాపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**



పాఠశాలలో పోషక విలువలు పెంచే ఆర్గానిక్ కిచెన్ గార్డెన్ అభివృద్ధి చేసినందుకు మంగళవారం పాఠశాల విద్యా డైరెక్టర్ నవీన్ నికోలస్ చేతుల మీదుగా రాజాపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు జక్కుల ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు తడక రాజుతో కలిసి ప్రశంసా పత్రము సత్కారము పొందారు. ఈ సందర్భంగా ఎంఈఓ చందా రమేష్, ఇతర ఉపాధ్యాయులు జక్కుల ప్రభాకర్ ను ప్రత్యేకంగా అభినందించారు.

# పేద విద్యార్థులకు చేయూత అందించండి

## సహాయంకోసం ఎదురు చూస్తున్న ఎంబిబిఎస్ విద్యార్థులు

కొండమల్లేపల్లి,21అక్టోబర్,(ప్రభాతవార్త): ఒకే కుటుంబానికి చెందిన పేద విద్యార్థినిలు ప్రభుత్వ పాఠశాల,కళాశాలలో చదువుతూ ఎంబిబిఎస్‌లో సీటు సాధించి,పై చదువులకు ఆర్థిక స్తోమత లేక చదువు మధ్యలో మానివేసే పరిస్థితి ఏర్పడింది.నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలం కొండమల్లేపల్లి ఎస్సీ కాలనీకి చెందిన తేజశ్రీ10వ తరగతి,ఇంటర్,నీట్ లాంగ్‌టర్మ్ కోచింగ్ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుకుంది.ఆమెకు ప్రభుత్వ మెడికల్ కాలేజీ సింగరేణి ,రామగుండంలో ఎంబిబిఎస్ సీటు వచ్చింది.మొదటిసంవత్సరం ఫీజు రూ.1,22,000 చెల్లించాల్సి ఉండగా ఫీజు చెల్లించే స్తోమతలేక ప్రస్తుతం ఇంటివద్దనే ఉంటూ కూలీపనులకు వెళుతుంది.తేజశ్రీ తల్లిదండ్రులు



అందుగుల వెంకటయ్య సైదమ్మ రోజువారి కూలీలు.వీరికి ముగ్గురు కూతుళ్లు.తేజశ్రీ అక్క ప్రవళిక మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ నాలుగవ సంవత్సరం చదువుతున్నది.అద్దెఇంట్లో ఉంటూ రోజువారి కూలీలుగా పనిచేస్తున్న తల్లిదండ్రులు వారి ఫీజు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ క్రమంలో వారి చదువులు ఆగిపోయే పరిస్థితి ఏర్పడటంతో,చదువులకు సహాయం కోరుతూ,ఆపన్నహస్తంకోసం ఎదురు చూస్తున్నారు.పేదరికంలో సైతం ఉన్నతవిద్యలో రాణిస్తూ ఉన్న వీరు ఆర్థిక పరిస్థితుల కారణంగా డాక్టర్ కావాలనే తమ లక్ష్యం నెరవేరుతుందోలేదోనని ఆవేధన చెందుతున్నారు. తమ చదువులను కొనసాగించేందుకు సహాయంకోసం ఎదురుచూస్తున్నారు.ఈ పేద విద్యార్థులను ఆదుకునేందుకు పలువురు ముందుకు రావాలని గ్రామస్తులు కోరుతున్నారు.సహాయం అందించేవారు వారి ఫోన్‌పే/గూగుల్ పే నెంబర్ 9182576945కు దాతలు సహకరించాలని కోరారు.

# రహదారిని బిటిరోడ్డుగా మార్చాలి...

## .నిధులు మంజూరు చేసి,వెంటనే పనులు ప్రారంభించాలి

చండూరు రూరల్,21అక్టోబర్,(ప్రభాతవార్త): నెర్మటనుండి బంగారిగడ్డ రోడ్డును బిటిరోడ్డుగా మార్చాలని,ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరుచేసి పనులు ప్రారంభించాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ అన్నారు.మంగళవారం నెర్మటనుండి బంగారిగడ్డవరకు గల మట్టిరోడ్డును ఆయన పరిశీలించి,మాట్లాడుతూ ఈ దారిలో ప్రయాణించే సమయంలో ప్రజలు,వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఎన్నికల ముందు




కాంగ్రెస్ రోడ్డును పూర్తి చేస్తామని హామీ ఇచ్చిందని,ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే ఈ రోడ్డుకు ప్రపోజల్స్ ప్రభుత్వానికి అధికారులు పంపారని,వెంటనే ఈ రహదారిని బిటిరోడ్డుగా నిర్మించాలని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు లేకపోవడంతో గ్రామాలలో ప్రజా సమస్యలు పరిష్కారం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు నిర్వహించి,ప్రజా సమస్యలు పరిష్కరించేవిధంగా చొరవ చూపాలని కోరారు.గత ఏడాదిగా అధికారుల ఇన్చార్జి పాలనలో గ్రామాభివృద్ధి కుంటుపడిందని అన్నారు.వర్షం వస్తే ఈ రోడ్డు బురదమయంగా మారి,ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని,గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని,లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన,పోరాటాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఈరటి వెంకటయ్య, బి.స్వామి,నారాపాక శంకరయ్య,లింగస్వామి, కొత్తపల్లి వెంకన్న,నరసింహ, వెంకటయ్య, స్వామి,లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారక్షణలో పోలీసు త్యాగాలు మరువలేనివి :సీఐ

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 21, ప్రభాత వార్త: ప్రజల, దేశ రక్షణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు అన్నారు. హుజూర్ నగర్ పట్టణ లో ప్రధా న రహదారిపై ఉన్న శాంతి స్తూ పం వద్ద మంగళవారం పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవా న్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ జి చరమంద రాజు మాట్లాడుతూ ప్రజారక్షణ ధ్యేయంగా పనిచేస్తూ శాంతి సహకారం కొరకు పనిచేయడమే పోలీసుల లక్ష్యమని ఈ సంద ర్భంగా అన్నారు. విధి నిర్వహ ణలో ప్రాణాలు అర్పించిన పోలీసుల ధైర్యసాహసాలను స్మరిం చుకుంటూ నివాళి అర్పించే రోజే పోలీస్ అమరవీరుల దినోత్సవ మని అన్నారు. తమ కళ్ళ ముం దు ఒక పోలీస్ కాని స్టేబుల్ కొన ఊపిరితో కొట్టు





మిట్టాడుతుంటే చేష్టలుడిగి నిలబడి చూస్తున్న ఈ సమాజం రేపటి తరానికి ఏమి సందేశమిస్తుందని పోలీ సులు, ప్రజలు కలిసికట్టుగా ధైర్యంగా ఇటు వంటి ఘటన లను ఎదుర్కోవాలని శాంతి భద్రతలు కేవలం పోలీస్ శాఖకు సంబంధించిన విషయం కాదని సమాజంలో మన అందరి బాధ్య తని గుర్తెరిగి కదలాలని కోరారు. పోలీస్ అమరుల ఆశయ సాధన లో భాగంగా ప్రతి ఒక్కరూ విధినిర్వహణలో నిష్పక్షపాతం గా ప్రజలకు సేవ చేసేందుకు కృషి చేయాలి అన్నారు. మున్సి పల్ కమిషనర్ కే.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత పోలీసుల అమరత్వం నుంచి స్ఫూర్తిని, ప్రేరణ పొందాలని పిలుపు నిచ్చారు శాంతి భద్రతల పరి రక్షణలో పోలీసు సిబ్బంది వీరోచిత త్యాగాలకు కర్తవ్య నిరతికి ప్రతీకగా పోలీస్ వీరులకు జోహార్లు అర్పించడం మనందరి బాధ్యత అన్నారు. కార్యక్రమం లో భాగంగా శాంతి స్థూపం వద్ద పోలీసులు స్థానిక నాయ కులు పావురాలు ఎగర వేసి కొవ్వొత్తు లు వెలిగించి విధి నిర్వహణలో అసువు లు బాసిన పోలీస్ అమ రులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ సర్కిల్ పరిధి లోని ఎస్సైలు, పోలీస్ సిబ్బంది వివిధ పార్టీల నాయకులు విద్యా వంతులు మేధావులు పాల్గొన్నా రు.

# మృతుని కుటుంబానికి సంతాపం

నార్కెట్ పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 21: ్ల పట్టణానికి చెందిన కొత్త యాదయ్య కుమారుడు శేఖర్ రోడ్డు ప్రమాదంలో మరణం చెందినారు. మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల యాదవ్ మంగళవారం శేఖర్ మృతదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో రాంబాబు, నరసింహ, నాగరాజు, రమేష్, రమేష్, మేఘనాథ్, వెంకటేశ్వర్లు, యాదయ్య, రాజు ఉన్నారు.

# మునుగోడు వార్త

## పల్లెదవాఖానా ఆకస్మిక తనిఖీ డీఎంహెచ్‌వో



చింతపల్లి,21అక్టోబర్,(ప్రభాతవార్త): సీజనల్ వ్యాధులపట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.పుట్ల శ్రీనివాస్ అన్నారు.మంగళవారం వింజమూరు పల్లె దవాఖానను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలో జనరల్, ఓపి,గర్భిణీ స్త్రీల వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అదేవిదంగా హైరిస్క్ కేసుల డేటా,ఫీవర్ కేసులు,ఇతర రికార్డులను డిఎంహెచ్ఎ పరిశీలించారు.సీజనల్ వ్యాధుల దృష్ట్యా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.డెంగ్యూ ,మలేరియా కోసం అందుబాటులోఉన్న ఆర్‌డిటి కిట్ల నిల్వలను పరిశీలించారు.వైద్య సిబ్బంది విధులపట్ల నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు.ఈ తనిఖీలో ఆయనవెంట డిప్యూటి డిఎంహెచ్ఓ డా.కేస రవి,డా.కళ్యాణ చక్రవర్తి,ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డా.శ్రీదేవి,వింజమూరు ఎంఎల్‌హెచ్‌పి అమీనా యస్మీన్ ఖాన్,సూపర్వైజర్,ఆశ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉమ్మరిసంఘం జిల్లా లీగల్ అడ్వైజర్‌గా శ్రీధర్

కొండమల్లేపల్లి,21అక్టోబర్,(ప్రభాతవార్త):



తెలంగాణ కుమ్మరిసంఘం నల్లగొండ జిల్లా లీగల్ అడ్వైజర్‌గా కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన సిలువేరు శ్రీధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ప్రజావతి సలికంటి రాములు అధ్యక్షతన రాష్ట్ర గౌరవాధ్యక్షుడు,జిల్లా ఇన్చార్జ్ చేతరాజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగినట్లు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి,లీగల్ అడ్వైజర్‌గా ఎన్నుకున్నందుకు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు,ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జ్ వెంకటేశ్వర్లు,సలికంటి రాములు ప్రజాపతికి అదేవిదంగా కుమ్మరి సంఘం పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.కుమ్మరిల అభివృద్ధి,సంక్షేమం,హక్కులకోసం న్యాయపరంగా ఎల్లప్పుడు శక్తివంచ నలేకుండా అందరినీ కలుపుకుని సమిష్టిగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ నేత డాక్టర్ ప్రసన్న రాజ్ జన్మదిన వేడుకలు

కట్టంగూర్ అక్టోబర్ 21, ప్రభాతవార్త బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్నరాజ్ ప్రసన్నరాజ్ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన కట్టంగూర్ లో ఘనంగా నిర్వహించారు. పలువురు బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ ప్రసన్న రాజ్ ను ఘనంగా శాలువాలతో సన్మానించి, కేక్ కట్ చేయించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండల్, కట్టంగూర్ మాజీ పిఏసియస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండాల మల్లేష్ గౌడ్, చిట్యాల రాజిరెడ్డి, పాదూరి శిశుపాల్ రెడ్డి, ఊ ట్కూరు నాగయ్య, పోల్లేబోయిన ఎంకన్న, కట్ట శంకర్, మన్నెం ఆగమయ్య, తండు సోములు గౌడ్, గద్ద పాటి నర్సింహా, గద్దపాటి యాదగిరి, నరసింహా, కారింగు అశోక్ , కత్తుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.ప్రసన్న రాజ్ పుట్టినరోజు సందర్భంగాపండ్ల పంపిణీబిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రసన్నరాజ్ పుట్టినరోజు సందర్భంగా కట్టంగూరులో కస్తూరి బా బాలికల పాఠశాల ఆవరణలో బిఆర్ఎస్ నల్గొండ జిల్లా సీనియర్ నాయకులు గుండాల మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో చిన్నారులకు, వారి తల్లిదండ్రులకు అరటిపండ్లు అంద చేశారు. ఈకార్యక్రమంలో చిట్యాల రాజిరెడ్డి, పాదూరి శిశుపాల్ రెడ్డి, ఊ ట్కూరు నాగయ్య, పోల్లేబోయిన ఎంకన్న, కట్ట శంకర్,మన్నెం ఆగమయ్య, తండు సోములు,గద్ద పాటి నర్సింహా, గద్దపాటి యాదగిరి, నరసింహా, కారింగు అశోక్, కత్తుల శంకర్, కుంచం లింగయ్య పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులతో ఉద్యమ నేత సంజయ్ దాస్ గౌడ్ అలాయ్ బలాయ్

చిట్యాల, అక్టోబర్ 21, ప్రభాతవార్త

తెలంగాణ సంస్కృతి, ఆతిధ్య పరంపరకు ప్రతీకగా నిలిచే అలాయ్ బలాయ్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్మికులతో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ మంగళవారం నిర్వహించారు. ఆయన నివాసంలో సతీమణి కూనూరు సాత్విక గౌడ్, కూతురు క్లింకార తో కలిసి 50 మంది మున్సిపల్ కార్మికులను ఈ సందర్భంగా శాలువాలతో సన్మానించారు. కార్మికులకు నూతన దుస్తులు కోసం 25వేల నగదును అందజేశారు. సంజయ్ దాస్ మాట్లాడుతూ ఇది కేవలం సన్మానం మాత్రమే కాకుండా, రోజూ పట్టణ పరిశుభ్రత కోసం కష్టపడే వారి సేవను గుర్తిస్తూ కృతజ్ఞత తెలపడం అని అన్నారు. మున్సిపల్ కార్మికులు ప్రజారోగ్య రక్షణ కోసం



నిరంతరం శ్రమిస్తున్నారనీ, వారి అహర్నిశల కృషిని గుర్తిస్తూ ఈ కార్యక్రమం ద్వారా సేవకు గౌరవం – గౌరవానికి గుర్తింపు అన్నారు. కార్మికుల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మిక సంఘ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పాల లక్ష్మయ్య, జడల నర్సింహా యాదవ్ మాట్లడూతూమా శ్రమను గుర్తించినందుకు ఇది మా జీవితంలో మరపురాని రోజు అని అన్నారు. తెలంగాణ మలి దశ ఉద్యమ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్ సాత్విక దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. మమ్మల్ని ఏ నాయకుడు గుర్తించలేదని ప్రతి సంవత్సరం గుర్తిస్తున్న ఏకేక నాయకుడు సంజయ్ దాస్ గౌడ్ మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో జడల నర్సింహా యాదవ్, పాల లక్ష్మయ్య, మేడియాదయ్య, బొడ్డు యాదయ్య, పోలే సైదులు, రుద్రవరం మల్లేష్ , చిత్రగంటి ప్రణీత్ , పోకల ముత్తయ్య, మేడి శేఖర్ , రుద్రవరం నరసింహ , మీసాల కిషన్ , మేడి సైదులు , జిట్ట నరేష్, జిట్ట వెంకన్న ,పన్నాల నాగిరెడ్డి , పాల శంకర్ , పాల స్వామి , మీసాల శ్రీకాంత్ , జిట్ట దుర్గేష, మహిళా కార్మికులు బాకీ అండాలు , గోలి ధనలక్ష్మి ్మ , రుద్రవరం అండాలు , కుక్కల కలమ్మ , బోడ అలివేలు , పాల రమణ, మేడి శోభ, జనపాల జ్యోతి , పిల్లి కవిత , బోడ పద్మ , పాల యమున , మేడి చాముండేశ్వరి , చింత హేమలత , పాల వరలక్ష్మి ్మ , పోకల లావణ్య , పాల దుర్గమ్మ , ఉప్పలపెల్లి శారద తదితరులు ఉన్నారు.

# నేతల చిత్రపటాలకు పాలాభిషేకం

నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 21

స్థానిక సంస్థలు ఎన్నికలలో పాల్గొని ప్రత్యక్షంగా ప్రజాసేవకు అవకాశం కల్పించేందుకు అడ్డంకిగా ఉన్నటువంటి ముగ్గురు పిల్లలు నిబంధనను తొలగించి ఎంతోమంది సామాజిక అభివృద్ధికి పాటుపడేటువంటి ప్రజా సేవకులకు అవకాశం కల్పించినటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. సోమవారం నార్కట్పల్లి పట్టణ కేంద్రంలో మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికలలో ముగ్గురు పిల్లల నిబంధన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలగించినందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నల్లగొండ జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్క, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నకిరేకల్ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు వేముల వీరేశం చిత్రపటాలకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య స్థానిక నాయకులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల అభివృద్ధి లక్ష ్యంగా నిరంతరం కృషి చేస్తున్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజాప్రతినిధులు నాయకులు అందరూ ప్రజల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఉన్నత భావాలు ఉన్న వ్యక్తులు ముందుకు వచ్చి పలు పదవులు చేపట్టి ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయాలనే సదుద్దేశం తోనే ముగ్గురు పిల్లల నిబంధనలను ప్రభుత్వం ఎత్తివేసిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, నార్కట్పల్లి తాజా మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి, సామ కొండల్ రెడ్డి, ధార యాదయ్య, మేడబోయిన రాంబాబు, రాధారపు బిక్షపతి, చల్ల వాసుదేవ్, చల్ల సతీష్, దోసపాటి వేణు, సర్వర్, మేకల గోపాలు, మాదాసు



నరసింహ, మిట్ట శేఖర్ రెడ్డి, ఇట్టబోయిన మహేష్, జనగా కనకయ్య, సిలువేరు జ్ఞానేశ్వర్ గిరి, జనగా ఐలయ్య, కుమ్మరబోయిన రాజు, ఆరెకట్ల సాంబశివరావు, వేముల నరసింహ, ఇడుకుళ్ళ బిక్షమయ్య, యాట సైదులు, బెల్లి గణేష్, చిలుక శ్రీనివాస్, ముక్కెర మహేష్, బకరం జానీ, బద్దుల బిక్షం, మట్టపల్లి మేఘనాథ్, మేడబోయిన నాగరాజు, జక్కలి వెంకన్న, కడారి శ్రీనివాస్, బెల్లి లింగయ్య, దైద రమేష్, గోసుల సుదర్శన్, లింగాల రమేష్, దుబ్బాక శ్రీను, బకరం జానీ, తిరుగుడు రవి ,కర్నాటి శ్రీనివాస్, జాల శివ, ప్రజ్ఞాపురం కృష్ణ, దూదిమెట్ల సునీల్, కంబాలపల్లి లింగస్వామి, జెట్టి యాదయ్య, యేష బోయిన మల్లేష్, పర్వతం సాయికుమార్, దూదిమెట్ల వెంకటేశ్వర్లు, తెలుసూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మత్స్యకారుల నూతన కమిటీ ఎన్నిక



నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 21

మత్స్యకారులకు ప్రభుత్వం నుండి చేయూత అందేందుకు పూర్తి కృషి చేస్తానని ఆ సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన దేశగాని వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోనిగోపాలయపల్లి గ్రామం లో జరిగిన ముదిరాజ్ మత్స్యకారుల సమావేశంలో మత్స్యకారుల నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా దేశగని వెంకటేశ్వర్లును ఎన్నుకోగా, కమిటీ డైరెక్టర్లుగాదేశగని స్వామి, దేశగని వేణు, దేశగని నాగరాజు, యాటా ధనుంజయ, అరిగేలా నరసింహ, పడాల రామలింగయ్యా, డిల్లీ కిరణ్, గాలి గోపాల్ లను ఎలానుకున్నారు.

## అమావాస్య సందర్భంగా భక్తులకు అన్నదానం

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 21

అమావాస్య సందర్భంగా చెరువుగట్టు శ్రీశ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయానికి వచ్చే భక్తుల కోసం చెరువుగట్టు ఆర్చి వద్దగల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నిత్యాన్నదాన సత్రం మరియు వృద్ధాశ్రమం ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం అమావాస్య మరియు దీపావళి సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు రంగా శేఖర్, గౌరవాధ్యక్షులు మీలా సోమయ్య మరియు సత్ర కమిటీ సభ్యులు దాతల దాతృత్వం తో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి నెల కేవలం వైశ్యులకే కాకుండా భక్తులు ప్రతి ఒక్కరికి అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా ఆగస్టు నిర్వాహకులు తెలిపారు.



## ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలి



నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 21

రైతులు ధాన్యాన్ని తేమశాతం లేకుండా ఐకెపి కేంద్రాలలోకి తీసుకురావాలని డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని జువ్వి గూడెం, నెమ్మాని, తొండల్ వాయి, బాజకుంట బెండల్ పహాడ్ అక్కెనపల్లి, నక్కలపల్లి గ్రామాలలోని ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని తూర్పారబట్టి తేమశాతం లేకుండా తీసుకురావాలని సూచించారు. రైతులకు తగు సదుపాయాలు కల్పించి సీమ శాతానికి తగినట్లుగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సిబ్బంది సూచించారు. ఆయా కేంద్రాలలోని రికార్డులను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట డిపిఎం మోహన్ రెడ్డి, సీసీలు శ్రీనివాసులు, నరసింహ, శంకర్, రమాదేవి వీవోఏలు పాల్గొన్నారు.




## అయోడిన్ ఉప్పు వాడకం పై అవగాహన



చిట్యాల, అక్టోబర్ 21, ప్రభాతవా

గ్లోబల్ అయోడిన్ డెఫిషియన్సీ డిసార్డర్స్ ప్రివెన్షన్ డే సందర్భంగా సామాజిక ఆరోగ్య అధికారి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చిట్యాల లో అయోడిన్ ఉప్పు వాడకంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఈశం వెంకటేశం మాట్లాడుతూ అయోడిన్ లోపము ఉన్నట్లయితే మెదడుపై ప్రభావం పడి శారీరక ఎదుగుదల గైటర్ థైరాయిడ్ మొదలగు వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నదనీ తెలిపారు. ఈ ఉప్పు వాడకం వలన రోగనిరోధక శక్తి పెరిగి పై వ్యాధులు నివారించవచ్చునని తెలియచేశారు. పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు ఈ ఉప్పు వాడకం ద్వారా చాలా ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి వెంకట్ రమణమ్మ, ఆరోగ్య కార్యకర్త నాగరాణి, ల్యాబ్ టెక్నీషియన్ సుధాకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 21



అమ్మనబోలు గ్రామానికి చెందిన బైరోజు కుమార్ కొన్ని రోజుల క్రితం అనారోగ్య కారణాల వల్ల చనిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న అతని తోటి మిత్రులు 200203 బ్యాచ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమ్మనబోలు పూర్వ విద్యార్థులు అతని కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ స్నేహితుని మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ..35000/ ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో కూడా ఎటువంటి అవసరమైన తాము సహకారం అందిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఎడమ రవీందర్ రెడ్డి, కన్నెబోయిన రవి, జటంగి నర్సింహా, వాటం కొండలు, షేక్ ఖాసీం, మిరియాల రాము, ఇటుకల బాల సరస్వతి పాల్గొనడం జరిగింది.

## స్వామి వారి మహా అన్న ప్రసాద వితరణ



నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 21

నార్కెట్ పల్లి లోని జగద్గురు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సన్నిధిలో సోమవారం అమావాస్య రోజును పురస్కరించుకొని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామివారికి శ్రీ గోవిందమాంబ అమ్మవారికి పంచామృత అభిషేకాలు. కాశీనాధునికి భక్తులచే స్వయంగా పంచామృత అభిషేకాలు పూజా కార్యక్రమాలు దేవస్థానం అర్చకులు ఉత్తరపల్లి అనంతచార్యచే పూజా కార్యక్రమాలు నిర్వహించి, అలంకరించి భక్తులకు దర్శనం ఇచ్చారు. సత్యం ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన స్వామివారి అన్న ప్రసాదం కార్యక్రమాన్ని గడగోజు యాదమ్మ చే ప్రారంభించి భక్తులందరికీ స్వామివారి అన్న ప్రసాదం వితరణగా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, కార్య నిర్వాహకులు గడగోజు సత్యనారాయణ చారి ఫౌండర్ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి అన్న ప్రసాదం కార్యాలయం, భక్తులు దాతలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**పోలీస్ అమరవీరుల త్యాగాన్ని స్మరిస్తూ అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి అధికారులు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘన నివాళులు . శాంతి భద్రత పరిరక్షణ, ప్రజారక్షణే ధ్యేయంగా పోలీసుల నిత్య పోరాటం**

*నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త అక్టోబర్ 21*



అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ నేడు జిల్లా పోలీస్ కార్యాలయంలో అమరవీరుల కుటుంబ సభ్యులతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హాజరై అమర వీరుల స్తూపం వద్ద అమరవీరుల కుటుంబ సభ్యులు,పోలీస్ అధికారులతో కలిసి పుష్పగుచ్చాలతో నివాళులర్పించిన అనంతరం అమరవీరుల కుటుంబా లను పరామర్శించి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ శాఖ దేశంలోనే శాంతి భద్రతల పరిరక్షణకు,ప్రజా రక్షణకు విది నిర్వహణలో తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమర్ధవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారని అన్నారు.ప్రాణ త్యాగాలతో పాటు ఎటువంటి సెలవలు లేకుండా ప్రజల రక్షణే ధ్యేయంగా పని చేయడం చాలా గొప్ప విషయం .ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా ఎందరో అమరులయ్యారని వారి త్యాగాలు మరవలేనివి . అమరవీరుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన అనుమతులు ఇవ్వడం జరిగిందనీ,ఇప్పటి వరకు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ నాలుగు ఖాళీలను గుర్తించడం జరిగిందని తెలిపారు.పోలీస్ అమరవీరుల స్మృతి ఎల్లప్పుడు గుర్తు చేసుకుంటూ వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ జిల్లా ప్రభుత్వ యంత్రాంగం అండగా ఉంటామని తెలిపారు. జిల్లా యస్.పి మాట్లాడ^తూ ప్రతి సంవత్సరం శాంతి భద్రతల పరిరక్షణకు విది నిర్వ హణలో ఎంతో మంది అమం^లవుతున్నారనీ, వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 అమరవీరుల స్మారక దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు.ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా విది నిర్వహణలో సంఘ విద్రోహ శక్తులతో పోరాడి 191 మంది పోలీసులు అమరులైనారనీ, వారిలో మన తెలంగాణ రాష్ట్రంలో ఐదుగురు ఉన్నారు.ఎందరో పోలీస్ సిబ్బంది తమ అమూల్యమైన ప్రాణాలను లెక్కచేయకుండా విధి నిర్వాహణలో వారి ప్రాణాలను త్యాగం చేయడం జరిగిందని అన్నారు. వారి త్యాగం వలనే నేడు శాంతియుత వాతవరణం నెలకొన్నదని, ప్రజలు కూడా శాంతి యుతంగా ఉంటున్నారని, వారి త్యాగాలు మరవ లేనివి . పోలీసులు శాంతి భద్రత పరిరక్షణ లో నిత్యం పోరాటం చేస్తున్నారని, మన జిల్లా లో ఇప్పటి వరకు 15 మంది విది నిర్వహణ లో అమరులైనారని అమరవీరులైన కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని అన్నారు. ఈ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం అక్టోబర్ 21న (పోలీస్ ఫ్లాగ్ డే) ను పురస్కరించుకొని జిల్లా లో అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో నేటి నుండి ఈ నెల 31వ తేది వరకు వివిధ కార్యక్రమాలు పోలీస్ ఓపెన్ హౌస్,మెగా రక్తదాన శిబిరాలు,షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ పోటీలు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు,సైకిల్ ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అమిత్ నారాయణ, అడిషనల్ ఎస్పి రమేష్, యస్.బి డీఎస్పీ మల్లారెడ్డి నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, సిఐలు రాఘవ రావు, రాము,మహా లక్ష్మయ్య, రాజశేఖర్ రెడ్డి, రఘువీర్ రెడ్డి,శ్రీను నాయక్,సురేష్,చంద్ర శేఖర్ రెడ్డి,ఆర్.ఐ లు సంతోష్, శ్రీను, హరిబాబు,సూరప్ప నాయుడు,నరసింహ ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు,మరియు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## స్వీట్ షాపుల్లో స్పెషల్ డ్రైవ్

**ఫుడ్ సేఫ్టీ నిబంధనలను ఉల్లంఘించిన 17 స్వీట్ షాప్ లు స్పైసెస్ దుకాణదారులకు నోటీసులు జారీ**

**నిబంధనలను పాటించాలని లేనిచో కఠిన చర్యలు తప్పవు**

**ఉమ్మడి నల్లగొండ జిల్లా జోనల్ అధికారి. వి. జ్యోతిర్మయి**

*నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త అక్టోబర్ 21*





ఉమ్మడి నల్గొండ, జిల్లాల్లో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాల మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా జోనల్ అధికారిని వి జ్యోతిర్మయి ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో ఆహార భద్రత శాఖ అధికారులు స్వీట్స్ షాపులు మరియు స్పైసెస్ తయారీ కేంద్రాలు రీటైల్ యూనిట్స్ లలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 12 స్వీట్స్ తయారీ కేంద్రాలలో మరియు 7 స్పైసెస్ తయారీ మరియు రిటైల్ కేంద్రాలలో మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ను ఉపయోగించి స్పాట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. తనిఖీల్లో భాగంగా వంట గదుల్లో పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో స్వీట్ల తయారీ జరగడం, పసుపు కారం మరీ వెతర మసాలా పౌడర్ ను ప్రాసెస్ చేయడం,ఫుడ్ హ్యాండ్లర్స్ హెయిర్ క్యాప్స్ మరియు గ్లౌజులు ధరించకపోవడం, పురుగులతో మరియు నాణ్యత లోపించిన ముడి సరుకులు ఉపయోగించడం, గోడలు మరియు పైకప్పు పై నూనెతో కూడినటువంటిదుమ్ము ధూళి పేరుకు పోవడం వంటివి గుర్తించి వారికి ఫుడ్ సేఫ్టీ నిబంధనలను ఉల్లంఘించినందుకుగాను 17 స్వీట్ షాప్ మరియు స్పైసెస్ దుకాణదారులకు నోటీసులు జారీ చేయడం జరిగింది. మరియు హానికర రసాయనాలతో కూడినటువంటి రంగులతో చేసినటువంటి సుమారు 48 కిలోల స్వీట్లు మరియు తయారీలో కాలం చెల్లిన ఆహార పదార్థాలను,5 కిలోల పురుగులు పట్టిన ధనియా ల పొడిని,ప్రజల ఆరోగ్య నిమిత్తం అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది. సుమారు 90 కిలోల లేబుల్ లేనటువంటి ఆహార పదార్థాలను మరియు 50 కిలోల పురుగులతో కూడినటువంటి మైదా పిండిని సీజ్ చేసి,27 అనుమానిత శాంపిల్స్ ను పరీక్ష నిమిత్తం ల్యాబ్ కు పంపడం జరిగింది నివేదిక ఆధారంగా ఆహార కల్తీ అని నిర్ధారణ అయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆహార కల్తీ కి పాల్పడిన వారు ఎంతటి వారినైనా ఉపేక్షి ంచేది లేదని మరియు తరచూ ఇలాంటి స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించబడుతుందని, వ్యాపారస్తులు అప్రమత్తమై ఫుడ్ సేఫ్టీ నిబంధనలను పాటించాలని లేనిచో కఠిన చర్యలు తప్పవని ఉమ్మడి నల్గొండ జిల్లా జోనల్ అధికారిని వీ జ్యోతిర్మయి హెచ్చరించారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

**వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం**

*సూర్యాపేట టౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*

అమావాస్య తిథి సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కొత్త బస్టాండ్ లో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి104ఏ రీజియన్ 5 వాసవి యూత్ క్లబ్ ప్రెసిడెంట్ వెంపటి రవితేజ, యామా సంతోష్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. .అన్నదానంతో ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని అన్నారు.ఎన్నో వేల జన్మలకు గానీ మానవజన్మ ప్రాప్తించదని, అటువంటి జన్మనిచ్చిన మన పూర్వీకులను గుర్తుంచుకుని ప్రార్థించాలని పేర్కొన్నారు. కనీసం ఒక్కరోజైనా వారికి తర్పణం వదలాలని, సాధ్యం కాని వారు అమావాస్య తిథి రోజున పితృదేవతలకు పూజలు చేసి వారిని స్మరించుకోవడం అన్ని విధాలుగా శుభాలను చేకూరుస్తుందని అన్నారు.ప్రతి అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు.అన్నదాన కార్యక్రమానికి దాతల సహకారం మరువలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమళ్ళ కృష్ణ, ఐపీసీలు పబ్బతి వేణుమాధవ్ రాచకొండ శ్రీనివాస్, దాతలు చందా వెంకన్న, ఇమ్మడి శ్రీనివాస్, గరినే ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడ్డ మత్తు టాబ్లెట్ల విక్రయ ముఠా

**కేసు నమోదు.. .మెడికల్ షాపుల సీజ్..**

**.రూ 30,000 విలువ గల 2400 స్పాస్మో ప్రాక్సివాన్ ప్లస్ టాబ్లెట్స్,**

**345 ట్రామాడోల్ అ ల్ట్రా కింగ్ టాబ్లెట్స్ స్వాధీనం**

**రెండు సెల్ ఫోన్లు, ఒక్క మోటార్ సైకిల్ స్వాధీనం**

*నల్లగొండ, ప్రభాతవార్త అక్టోబర్ 21,*

తక్కువ ఖర్చులో లభిస్తున్న టాబ్లెట్ల ద్వారా మత్తుకు బానిసలైన యువకుల్ని తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్ బ్యూరో సిబ్బంది,నల్గొండ వన్ టౌన్ పోలీసులు సంయుక్తంగా మంగళవారం దాడులు చేసి పట్టుకున్నారు.డిఎస్పీ శివరాం రెడ్డి వెల్లడించిన వివరాల మేరకు...ప్రిస్క్రిప్షన్ లేకుండా తక్కువ ఖర్చులో దొరికే టాబ్లెట్ల రూపంలో ఉన్న మత్తు పదార్థాలు స్పాస్మో ,ట్రమడాల్ అల్ట్రా కింగ్ ట్లాబెట్ల ను విక్రయిస్తున్న మహబూబా బాద్ జిల్లా తొర్రూర్ కి చెందిన వెంకటరమణ మెడికల్ షాప్ యజమాని దారం కృష్ణ సాయితో పాటు మరో ఐదుగురిని అందుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.నల్గొండకు చెందిన ఫ్రిజ్ మెకానిక్ మహమ్మద్ జబీ ఉల్లా గతంలో మత్తు పదార్థాలకు అలవాటు పడ్డాడు.తక్కువ ఖర్చులో దొరికే మత్తు పదార్థాల కోసం వాకబు తీశాడు.పైన తెలిపిన టాబ్లెట్లను తెల్సుకుని తీసుకొచ్చేవాడు.నల్గొండలో టాబ్లెట్లు దొరకకపోవడం,పోలీసుల తనిఖీలు ఎక్కువయ్యాయని తెలిసి తొర్రూరు లోని కృష్ణసాయి ద్వారా కొనుగోలు చేయడం మొదలు పెట్టాడు.దానితో పాటు అతని స్నేహితులకు కు కూడా అధిక ధరకు అమ్మడం ప్రారంభించాడు.ఈ క్రమంలో టాబ్లెట్ల బాక్సులను కొని తీసుకు వెళ్తున్న జబీ ఉల్లా పోలీసుల తనిఖీలలో పట్టుబడ్డాడు.అతని నుండి 30 వేల విలువైన 2745 టాబ్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ తెలిపారు.వెంకటరమణ మెడికల్ షాపును సీజ్ చేశామని, విచారణలో మరో పదిమంది కూడా టాబ్లెట్లు వినియోగిస్తున్నారని తేలడంతో వారి కోసం గాలిస్తున్నట్లు చెప్పారు. మత్తు టాబ్లెట్ల విక్రయాల పై నిఘా పెట్టి నిందితులని గుర్తించడంలో ప్రతిభ కనబర్చిన నల్గొండ డిఎస్పీ శివరాం రెడ్డి , నార్కోటిక్ బ్యూరో డిఎస్పీ బిక్షపతి రావు , నల్గొండ 1 టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ సతీష్, గోపాల్ రావు, సిబ్బంది రబ్బని, షకీల్, ఆంజనేయులు, కిరణ్, నరహరి , స్వామి లను నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్యా, జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ లు అభినందించారు .



## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*రామన్నపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త*

మండలంలోని ఇంద్ర పాలనగరం గ్రామంలో మునిపంపుల ఆరోగ్య ఉప కేంద్రాన్ని మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపకేంద్రంలో ఎంతమంది సిబ్బంది ఉన్నారని ఆరా తీస్తూ ప్రస్తుతం సిబ్బంది ఎంతమంది విధులకు హాజరయ్యారని, ప్రతిరోజు వస్తున్నారా లేదా అని రిజిస్టర్ను పరిశీలించారు. ప్రతిరోజు ఓ.పికి ఎంతమంది వస్తున్నారని, ఏ ,ఏ రోగాలతో వస్తున్నారని వారికి ఎలాంటి మెడిసిన్స్ అందిస్తున్నారని సంబంధిత సిబ్బందిని, అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత నెలలో ఎన్ని టీ.డీ.డీలు



ఉన్నాయని ప్రస్తుతం ఎన్ని ఉన్నాయని ఇప్పటివరకు ఎన్ని డెలివరీలు ఎక్కడ జరిగాయని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖచ్చితంగా వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని, లేనియెడల చర్యలు చేపడతామని కలెక్టర్ హెచ్చరించారు.




## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను తనిఖీ చేసిన కలెక్టర్

సాంకేతిక సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి

*భువనగిరి రూరల్ అక్టోబర్ 21 ప్రభాతవార్త*

:నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మంగళవారం భువనగిరి మండలం, గౌస్ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆకస్మిక తనిఖీ చేశారు.గ్రామానికి ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, ఎన్ని నిర్మాణంలో ఉన్నాయని,అవి ఏ ఏ దశలల్లో ఉన్నాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు నిర్మాణాలు పూర్తి చేసిన వారికి అకౌంట్లో డబ్బులు వచ్చాయా అని తెలుసుకుని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి



తీసుకురావాలని అన్నారు.మిగతా పనులు త్వరితగతిన పూర్తి చేసిగృహప్రవేశం చేసుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

బీసీ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గొట్టిపాముల బాబురావు

*. భువనగిరి రూరల్ అక్టోబర్ 21 ప్రభాతవార్త*



:బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహన్ని న్ద్వసం చేసిన దుండగులను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని గొట్టిపాములు బాబురావు పోతన ప్రమోద్ కుమార్ మాటూరి అశోక్ లు డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లాలోని కరీమాబాద్ ఉర్సు సమీపంలో ఉన్న జ్యోతిబా పూలే విగ్రహాన్ని ధ్వంసం చేయడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంగళవారం పట్టణ కేంద్రంలోని పూలే విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల విగ్రహాలను న్ద్వసం చేసేన వారిపై పి డి యాక్ట్ నమోదు చేసి కఠినంగా శిక్షి ంచాలని ఇలాంటి ఘటనలు మళ్ళీ పున రావృతం కాకుండా పోలీస్ అధికారాలు చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్త బాలరాజు, దేవరకొండ నరసింహ చారి, పిట్టల బాలరాజ్, ఎండి ఇమ్రాన్, శ్రీరామ్, రాచమల్ల రమేష్, శ్యామల,గోపి,సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసన్న సలాం,మీ సేవలు మరువం

.జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు గొగ్గల.

*పినపాక,ప్రభాతవార్త,అక్టోబర్ 21*



.శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరు వలేనివనిజాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు గొగ్గల రామకృష్ణ దొర పోలీస్ సేవలను కొనియాడారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం వారి సేవలను స్మరించు కోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అయన అన్నారు.విధి నిర్వహణలో అమరులైన పోలీస్ ఉద్యోగులకు ఘన నివాళులు తెలియజేస్తున్నట్లు అయన తెలిపారు.అదేవిదంగా శాంతి భద్రతల విషయంలో పౌరులు పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు శ్రీను, మండల కార్యదర్శి సారయ్య పాల్గొన్నారు.

## నేడే ఎమ్మెల్యే రాక

*నూతనకల్.. అక్టోబర్ 21 ప్రభాతవార్త...*

. మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని మిర్యాల గ్రామాలలో నీ ప్రాథమిక ఉప కేంద్రాల భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడానికి బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ హాజరవుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు

## జిల్లా వైద్యాధికారి ఆకస్మికతనికి

*పెన్ పహాడ్, అక్టోబర్ 21( ప్రభాతవార్త )*




మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం, అనంతారం గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను సూర్యాపేట జిల్లా డి ఎం హెచ్ ఓ డాక్టర్ చంద్రశేఖర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.వైద్య సిబ్బంది సమయపాలన, రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు, మందుల లభ్యత వంటివి పరిశీలించారు. జన ఆరోగ్య సమితి, రిజిస్టర్లు, తీర్మానాలను బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించారు.వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్, ఎన్ హెచ్ ఎం డి పీ ఓ ఉమామహేశ్వరి, ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ వాసవి, ఏఎన్ఎం జయశ్రీ,దుర్గమ్మ మరియు ఆశలు తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో కస్మిక భారీ వర్షం

*వలిగొండ అక్టోబర్ 21 ప్రభాతవార్త :*



వలిగొండ పట్టణంలో మంగళవారం సాయంత్రం 6 గంటల సమయంలో ఆకస్మి భారీ వర్షం కురవడంతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పోసిన వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయి పోయాయి. ఆరుగాలం కష్టపడి పండించిన వరిచేలు నోటికాడికి వచ్చేవరకు వర్షతాకిడికి నేలకొరిగి ట్లో కొట్టుమిట్టాడుతున్నాయి. వరుణ దేవుడా ఇకనైనా కరుణించవయ్యా అని రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ వరుణ దేవుని వేడుకుంటున్నారు.

## మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

*తుంగతుర్తి . అక్టోబర్ 21. ప్రభాతవా*


ఈనెల 25న హుజూర్నగర్ లో నిర్వహించేమెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ దయానందం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు మెగా జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడుతూ ఈ జాబ్ మేళాతో దాదాపు 5వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆసక్తిగల నిరుద్యోగులు సకాలంలో ఈనెల 25న హుజూర్ నగర్ లోని పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ యాదగిరి, ఆర్ఐలు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ జోహార్, శ్రవణ్, మహేష్, జీపీఓలు, సిబ్బంది పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి కి మాలాదారుల ప్రత్యేక పూజలు

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్21(ప్రభాత వార్త )*


అర్వపల్లి గ్రామంలోని శ్రీ వైష్ణవి చికెన్ షాప్ యజమాని అయ్యప్ప గురుస్వామి మల్లెబోయిన యాదగిరి నివాసంలో అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గదా స్వామి లింగంపల్లి సైదులు, కత్తి స్వామి మట్టపల్లి ప్రవీణ్, కన్నెస్వాములు మామిడి శ్రీనాద్, భాషబోయిన సురేష్ పాల్గొన్నారు.



## నేటి నుంచి బి ఎల్ ఆర్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ

తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి

*మిర్యాలగూడ అక్టోబర్ 21 ప్రభాతవార్త*



ఈ నెల 22 నుంచి ఎమ్మెల్యే బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో స్వాములకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుపులిమేడు ఆశ్రమ గురుస్వామి, తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక అయ్యప్పస్వామి దేవాలయంలో 25 వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి తో కలిసి ఆయన మాట్లాడుతూ ఈనెల 22 (బుధవారం) నుంచి మండల కాలం వరకు మహా అన్నప్రసాద కార్యక్రమం జరుగుతుందని, అయ్యప్ప, శివ, ఆంజనేయ, భవాని మాత, ఇతర స్వాములు అందరూ పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించాలన్నారు. ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు మహా అన్న ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. ఈనెల 22న స్వాతి నక్షత్రం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ నక్షత్రమని, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాధవిల వివాహ వార్షికోత్సవ రోజు అని ఆయన తెలిపారు. కార్తీక మాస ప్రారంభోత్సవం పురస్కరించుకొని ఆ ఆదర్శ దంపతుల చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలో మూడు పర్యాయాలు అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఘనత ఆ దంపతులకే దక్కుతుందని, అదే విధంగా శ్రీ శ్రీనివాస కళ్యాణ శుభమస్తు కార్యక్రమం ద్వారా ఎన్నో వేల మంది జంటలకు వివాహ కిట్లను ముస్లింలకు షాదీ ముబారక్ కిట్లను కుల మతాలకతీతంగా హిందూ ముస్లిం క్రిస్టియన్ ప్రతి ఒక్కరికి వివాహ కిట్లను అందజేసినట్లు తెలిపారు. ఇంకా ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేయడానికి ఆ అయ్యప్ప స్వామి వారికి అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు కల్పించాలని కోరుకుంటూ ఈనెల 22 నుంచి మహా అన్నప్రసాద కార్యక్రమంలో ప్రతి ఒక్క స్వామి పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పదేవాలయ కమిటీ చైర్మన్ ముక్కాపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నవీన్,నాయుడు గురుస్వామి, గురువారెడ్డి గురుస్వామి, బాలు నాయక్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ



వార్త

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులుసద్వినియోగం చేసుకోవాలి

*మిర్యాలగూడ అక్టోబర్ 21 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని రాంనగర్ బంధం ఈదులగూడ గొల్లగూడెం, తదితర కాలనీలలో మంగళవారం మిర్యాలగూడ పశువుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ శంకర్ రావు ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. మిర్యాలగూడ పట్టణ పరిసర గ్రామాలలో రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలని కోరారు. ఆయా కాలనీలలో నిర్వహించిన శిబిరంలో 1100 పశువులకు టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ డి కృష్ణ నాయక్, జూనియర్ వెటర్నరీ అసిస్టెంట్ అజహర్ తో పాటు నారాయణ, గోపాల మిత్రులు ప్రవీణ్, శ్రీను, నాగరాజు, శ్రీను రైతులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కొరకు అంకితభావంతో పనిచేయాలి

*మిర్యాలగూడ. అక్టోబర్ 21 ప్రభాతవార్త:*



విద్య పేదలను ఉన్నత స్థానంలో నిలిపేందుకు చక్కని మార్గమని అలాంటి విద్య వ్యక్తిని సమాజంలో గౌరవప్రదమైన స్థానంలో ఉంచుతుందని ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకొని పేదల సంక్షేమం కొరకు అంకితభావంతో పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామానికి చెందిన ఇరుగంటి నాగరాజు గ్రూప్ 2 ఫలితాల్లో మండల పంచాయతీ అధికారిగా ఎంపికైనందుకు ఆయన ఇంటికి వెళ్లి అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ ఉన్న పేద విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణించాలని అందుకు తమ వంతు సహకారం ఉంటుందన్నారు. అనంతరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో స్థానికులతో కలిసి దీపాలు వెలిగించి దీపాల పండుగ ( దీపావళి)ని జరుపుకున్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడారు. పేదల సొంతింటి కల సహకారానికి వారి ఆత్మ గౌరవానికి ప్రతీకలైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన సంక్షేమ పథకం అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలోని నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కట్టబోయిన రామలింగయ్య యాదవ్, కట్టబోయిన వెంకన్న, ఊట్లపల్లి మాజీ సర్పంచ్ తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల సత్వర సేవలతోనే భద్రత

*మిర్యాలగూడ. అక్టోబర్ 21 ప్రభాతవార్త*



అల్లర్లు, ఆపద, ప్రమాదాలు సంభవించినప్పుడు పోలీసులు అందిస్తున్న సత్వర సేవలతోనే సమాజంలో ప్రతి ఒక్కరికి రక్షణ భద్రత పెరిగిందని బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా కార్యదర్శి బంటు కవిత, ఎస్సీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు చిత్తం ఉమలు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మిర్యాలగూడ వన్ టౌన్ సీఐ నాగభూషణ రావు, ఎస్సైలు సైదిరెడ్డి, అజ్మాన్ సహా ఇతర ఉద్యోగ సిబ్బందిని వారు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ కుంచెం శ్రీనివాస్, రైటర్లు రాజారామ్ నాయక్, వీరబాబు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి

.ఎస్సై అజయ్ కుమార్

*మోతె..అక్టోబర్ 21 ప్రభాతవార్త.*




.నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై అజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు .వారు మాట్లాడుతూ ఈ నెల 25 10 2025 న హుజూర్నగర్ లోని ప్లేయర్ ఇన్ఫినిటీ హైస్కూల్ వద్ద మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారని జాబ్ మేళా యందు సుమారు 150 కంపెనీలు పాల్గొనడం జరుగుతుందని దీనిలో భాగంగా సుమారుగా 4000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వారు తెలిపారు. ఈ జాబ్ మేళాకి వెళ్ళవలసిన వారు మోతె పోలీస్ స్టేషన్ నందు సంప్రదించినట్లయితే పోలీసు వారి తరపున ఉచిత రవాణా సౌకర్యం, భోజన సౌకర్యం కల్పించబడునని ,అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే మండల పోలీస్ స్టేషన్ నందు సంప్రదించగలరని వారు సూచించారు.

## దత్త విద్యార్థి కి ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్

*సంస్థాన్ నారాయణపురం అక్టోబర్ 21 ప్రభాతవా*



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కంకణాల గూడెం గ్రామంలో కలెక్టర్ హనుమంతరావు దత్తత విద్యార్థి అయిన భరత్ చంద్ర చారి ఇంటికి మంగళవారం సందర్శించి పరామర్శించారు. హలో భరత్ చంద్రా చారి ఎలా ఉన్నావ్ , నీ ఆరోగ్యం ఎలా ఉంది.. టైంకు సరిగ్గా తింటున్నావా అని అడిగారు. మీ అమ్మ, చెల్లి ఆరోగ్యం ఎలా ఉంది అని క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. నీకు నచ్చిన కాలేజ్, నీకు నచ్చిన సబ్జెక్ట్ లో జాయిన్ చేశా బాగా చదువుతున్నావా.. అని కలెక్టర్ ఆరా తీసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మీ కుటుంబానికి అన్ని విధాలుగా నేను సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని, నీకు ఏ సహాయం కావాలి అన్న నాకు ఫోన్ చేయ్ అని చెప్పారు. నువ్వు చేయాల్సింది ఒకటే బాగా చదివి నువ్వు కోరుకున్న విధంగా ఎస్ ఐ కావాలి అని చెప్పారు. ఈ సందర్భంగా నెల రోజులకు కావాల్సిన ఇంటి సామగ్రి, ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు భరత్ చంద్ర కి కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఐ జగన్ తదితరులు ఉన్నారు.

## ఆంధ్ర సరిహద్దులో అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

కుక్కునూరు తాసిల్దార్ రమేష్ బాబు ఎస్ఐ రాజారెడ్డి

*బూర్గంపహాడ్ ,అక్టోబర్ 22, ప్రభాతవార్త:*

తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన పూర్తిగా ఆంధ్రాలో ఉన్న కిన్నెరసాని పరివాహక ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కుక్కునూరు తాసిల్దార్ రమేష్ బాబు ఎస్సై రాజారెడ్డి లు హెచ్చరించారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ బూర్గంపహాడ్ నుంచి పదుల సంఖ్యలో ట్రాక్టర్లు లారీలతో ఆంధ్ర ప్రాంతం నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని తెలియజేశారు. అక్రమార్కులు ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని 24/7 రెవెన్యూ పోలీస్ నిఘా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారి సమాచారం తమ దృష్టికి తేవాలని కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల ను వేగవంతంగా పూర్తి చేయాలి

*చౌటుప్పల్, అక్టోబర్ 21 ప్రభాతవా*

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేసుకుని నూతన గృహప్రవేశాలు చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. చౌటుప్పల్ డివిజన్లోని దామెర, శేరిగూడెం గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను ఆర్డీవో శేఖర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామానికి ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, గ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, అవి ఏ ఏ దశలలో ఉన్నాయని, ఇప్పటి వరకు అయినంత వరకు లబ్ధిదారుల అకౌంట్ కి డబ్బులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. స్లాబ్ దశ పూర్తి అయినా ఇంటిని పరిశీలించారు. ఇప్పటి వరకు అన్ని బిల్లులు వచ్చాయా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు .మిగతా పనులు కూడా పూర్తి చేసుకొని త్వరగా గృహప్రవేశం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సందీప్ కుమార్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# క్షయ రహిత సమాజ నిర్మాణ బాధ్యత ప్రతి ఒక్కరిదీ



*హుజూర్ నగర్ రూరల్, అక్టోబర్ 21,ప్రభాతవా*

క్షయ రహిత సమాజ నిర్మాణ బాధ్యత ప్రతి ఒక్కరిదనీ మండల వైద్యకారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ అన్నారు.టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని అమరవరం గ్రామ పంచాయతీ ఆవరణలో చాతి ఎక్స రే శిబిరాన్ని ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ 2025 నాటికి దేశం మొత్తాన్ని క్షయవ్యాధి రహితంగా మార్చడం టీబీ ముక్త్ భారత్ లక్ష్యమని అన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, బరువు తగ్గడం, తేమడలో రక్తజీరలు, రాత్రి వేళల్లో జ్వరం ఉన్నట్లయితే టీబీగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాల్సిందిగా కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా టీబీ పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరుగుతుందన్నారు. ఎక్స రే శిబిరంలో 162 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ కోఆర్డినేటర్ ప్రసాద్,మాధవరెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్ ,ట్రీట్మెంట్ సూపర్వైజర్ మమత, విజయశ్రీ , వరలక్ష్మి అలివేలుమంగ , గ్రామ కార్యదర్శి చంటి ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా కేదార గౌరీ వ్రతములు



*మేళ్ళచెర్వు అక్టోబర్ 21 ప్రభాత వా*

స్థానిక శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి వారి ఆలయములో గోదా భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయములో శ్రీ నగరా కాలనీలో వేంచేసియున్న శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయములో ప్రియా నగర్ లో వేంచేసియున్నశ్రీకోదండరామాలయములో మంగళవారం దీపావళి అమావాస్య సందర్భంగా కేదార గౌరివ్రతములు పంచామృత అభిషేకములు శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణములు, అర్చనలు, మంగళ హారతులు దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు విశేష అర్చనలు ఆరాధనలు ఘనంగా జరిగాయి. శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో హనుమ చాలీసా పారాయణములు తమలపాకులతో అర్చనలు, అభిషేకములు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, సుదర్శనం ప్రసాద చార్యులు, మోహన క్రిష్ణమా చార్యులు, నల్లాన్ చక్రవర్తుల, వెంకట ప్రసాదా చార్యులు, చెట్లూరి వాసు దేవా చార్యులు బట్టర్ శేషు, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామాదేవ శివా చార్య, మారేపల్లి పవన్ కుమారా చార్యులు అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.

## ఖాళీ ప్లాట్ల యజమానులు దరఖాస్తు చేసుకోవాలి

*నేరేడుచర్ల అక్టోబర్ 21 ప్రభాత వార్త,*

నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలోని ఖాళీ ప్లాట్ల యజమానులు పన్ను చెల్లించడం కోసం దరఖాస్తు చేసుకోవాలని నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు,మున్సిపాలిటీ పరిధిలో వున్న ఖాళీ ప్లాట్ల యందు పిచ్చి చెట్లు, మొక్కలు వరదల నీరు నిల్వలేకుండా చూసుకొని పక్కన వున్న గృహ యజమానులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు, లేని పక్షంలో మున్సిపాలిటీ యాక్ట్2019 ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు

## చెరువులా మారిన గడ్డిపల్లి రహదారి

*గరిడేపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త :*

చిన్నపాటి వర్షానికి రహదారులు చెరువులా మారుతున్నాయి. మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో గరిడేపల్లి నుంచి సూర్యాపేటకు వెళ్లే ప్రధాన రహదారిపై చిన్నపాటి వర్షానికి పెద్ద ఎత్తున వర్షపు నీరు నిలిచిపోయింది. రోడ్డుమీద పెద్ద ఎత్తున వర్షపు నీరు నిలవడంతో చిన్నపాటి చెరువుల కనిపిస్తుంది. గడ్డిపల్లి గ్రామం వద్ద ఇటీవల తేలికపాటి వర్షం పడిన ఇలా తరచూ వర్షపు నిలిచిపోతుంది. దీంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రెండు సంవత్సరాలుగా ఈ రోడ్డు దెబ్బతిని వర్షపు నీరు నిలుసు ఉండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మీరు నిలిచినప్పుడు ఎక్కడ గుంట ఉందో, ఎక్కడ పడతామో ఏం జరుగుతుందో తెలియక భయం భయంగా రోడ్డు దాటుతున్నారు. ఇంత జరుగుతున్న కళ్లకు కట్టినట్లు కనపడుతున్న ఆర్ అండ్ బి అధికారులు కానీ, గ్రామపంచాయతీ అధికారులు కానీ పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుమీద నీళ్లు నిలవకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని గుంతలు పడ్డ చోట మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మహాసభలను జయప్రదం చేయండి.



*మఠంపల్లి. అక్టోబర్21 ప్రభాతవార్త.*

ఈనెల 24, 25 తేదీలలో మైబాద్ జిల్లాలో జరుగు గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికుల రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆ సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు గత పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయకపోగా వారి జీవితాలతో ఆడుకుంటూ మల్టీపర్పస్ విధానాన్ని తీసుకువచ్చి వారిని కోల్పోకుండా చేశారన్నారు మల్టీపర్పస్ విధానానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పోరాటాల నిర్వహిస్తామన్నారు కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ సమస్యల పరిష్కరించలేదన్నారు జిపి కార్మికులకుసిఐటియుఎప్పుడు అండగా ఉంటుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు భూక్య పాండు నాయక్ బాణావత్ బాలునాయక్ ఇంటి తిరపయ్య సైదా నాయక్ దేవానందం వెంకటేశ్వర్లు ఏసు నాగరాజు గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 21, ప్రభాత్ వార్త:*

హుజూర్ నగర్ పట్టణ వాసవి క్లబ్, వనిత క్లబ్ లెజెండ్ ల ఆధ్వర్యంలో మంగళవారం వాసవి సంకల్ప కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు డిస్టిక్ ఇన్చార్జి కేసీజీఫ్ గర్నె అరుణ కుమారి పాల్గొని రైస్ మిల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు దివంగత గెల్లి అప్పా రావు అరుణ ల జ్ఞాపకార్థం దాతల సహకారంతో 500 మంది కి అన్న దానం కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, జెడ్ సి ఉప్పల రామ నరేష్, వాసవి క్లబ్ అధ్యక్షులు కరాలపాటి పాపా రావు ప్రధాన కార్యదర్శి వీరవెల్లి వెంకటేశ్వర్లు (కొండలు) కోశాధి కారి ఉప్ప ల వెంకటేశ్వర్లు వాసవి వనిత క్లబ్ లెజెండ్ పోలి శెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి తిప్పిరి శెట్టి ప్రవళిక హరీష్, కోశా ధికారి కొండా లీల చేపూరి నరసింహారా వు మట్టపల్లి శ్రీమ న్నారాయణ పారేపల్లి సత్యనారాయణ కాలం గి చిన్నా నరసింహారావు, పెండ్యా ల నాని, ఆదినారాయణ దోర్నాల దయాకర్, ఉప్పల్ రమేష్ చిల్లం చర్ల ఆనం ద్, బూరుగు శ్రీనివాస రావు గుడి పాటి ప్రవీణ్ కుమార్ రాజేశ్వరి దాసా నాగేశ్రరావు గెల్లి పురు షోత్తం సోమిశెట్టి స్రవంతి, చల్లా నిత్యశ్రీ, భూపతి శృతి, పావని, శ్యామల,సరస్వతి, పోట్టముత్తు సోమలక్ష్మి మానస తదితరులు పాల్గొన్నారు





## నిరుద్యోగ యువతి యువకులంతా మెగా జాబ్ మేళాలో పాల్గొనాలి

*మేళ్ళచెర్వు అక్టోబర్ 21ప్రభాత వా*

మ్తండలంలోని రామాపురంలో మంగళవారం జరిగిన సమావేశంలో మాజీ ఎం.పి.పి. కొట్టె పద్మ సైదేశ్వరరావు మాట్లాడుతూ ఇరిగేషన్ కమాండ్ ఏరియా డెవలప్మెంట్, ఆహార మరియు సివిల్ సప్లయిస్ శాఖామాత్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సారధ్యంలో నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ అవకాశములను కల్పించేందుకు మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఈ నెల 25వ తేది హుజూర్నగర్ పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో గల నిరుద్యోగ యువతి, యువకులంతా పాల్గొని ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## దీపాల కాంతులతో విరజిమ్మిన వెలుగులు భక్తి శ్రద్ధలతో కేదార గౌరీ వ్రతాలు మార్మోగిన బాణసంచా





*నేరేడుచర్ల అక్టోబర్ 21 ప్రభాతవార్త*

దేశ సంస్కృతి సాంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా దీపావళి పండుగను నేరేడుచర్ల పట్టణము మండలంలో జరుపుకున్నారు, జాతి కుల మత వర్గ విభేదాలు లేకుండా దీపావళి పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు, గృహాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు, మహిళలు గృహాల ముందు రంగురంగుల రంగవల్లులు వేసి వివిధ రకాల పూలతో అలంకరించి ప్రమిదలు వెలిగించడంతో గృహాల బయట లోపల వెలుగులు విరజిమ్మాయి, పండుగ ప్రారంభం రోజు అయిన సోమవారం ఉదయం గృహాలలో ఆడపడుచులు మంగళ హారతులు ఇచ్చి మిఠాయిలు తినిపించారు, రెండవ రోజు మంగళవారం గృహాలలో కేదార గౌరీ వ్రతాలను వేద మంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా భక్తిశ్రద్ధలతో నోముకున్నారు, రాత్రి వేళలో చిన్న పెద్ద తరతరమ బేధం లేకుండా బాణసంచా కాల్చారు, వివిధ రకాల బాణసంచా పేల్చడంతో ఆకాశంలో శబ్దాలతో పాటు మిరిమిట్లు గొల్పాయి,పండగ సందర్భంగా కొత్త అల్లుళ్లు ఆడపడుచులు బంధుమిత్రులు రావడంతో గృహాలన్నీ కోలాహాలంగా కనిపించాయి, బాణసంచా విక్రయ దుకాణాలు సందడిగా ఉన్నాయి, పలువురు వ్యాపారులు నూతన ఖాతా పుస్తకాలను ప్రత్యేక పూజలు చేసి ఏర్పాటు చేసుకున్నారు, రెండు రోజులపాటు పండగ వాతావరణం ఏర్పడి ఆధ్యాత్మిక భావన సంతరించుకుంది

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

*మఠంపల్లి. అక్టోబర్ 21 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శాంతి భద్రత నిర్వహణలో పోలీసుల త్యాగాలు మరువలేనివి

**బీర్ల ఐలయ్య**

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**

శాంతిభద్రత నిర్వహణలో పోలీసుల త్యాగాలు మరువలేనివని ప్రభుత్వ బీర్ల ఐలయ్య అన్నారు.మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీరామ్ విల్లాస్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిం చారు.ఈసందర్భంగా పోలీస్‌స్టేషన్ నుండి ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని పోలీసుల



అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మారువలేనివన్నారు.ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన శ్రీరామ్ విల్లాస్ కి అభినందనలు తెలిపారు. కెసిపి శ్రీనివాస్ నాయుడు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## పాతగుట్ట రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 21,ప్రభాతవార్త:**



యాదగిరిగుట్టలో గల పాతగుట్ట రోడ్ విస్తరణ పనులను యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు పరిశీలించారు.రోడ్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ లింగస్వామిని ఆదేశించారు.అనంతరం రోడ్డువెడల్పులో ఇళ్లస్థలాలు కోల్పోతున్న బాధితుల తో మాట్లాడుతూ రోడ్డువిస్తరణలో నివాసాన్ని పూర్తిగా కోల్పోతున్నారో వారి కి ఇందిరమ్మఇల్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## శ్రీస్వామివారికి ప్రత్యేక పూజలు

**అమ్మవారికి ధనలక్ష్మి పూజలు**

**బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్న అధికారులు, అర్చకులు**

**యాదగిరిగుట్ట,అక్టోబర్21,ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో దీపావళి పురస్కరించుకొని సోమవారం బ్రహ్మీ అమృతకాలంలో స్వామివారికి మంగళాశాసనం చేసారు.హారతి తో ప్రత్యేక కార్యక్రమాన్ని ఆగమోక్తంగా నిర్వహించారు.అనంతరం నిత్యపూజ కార్యక్రమాలు, అభిషేకాదులు యధా విదంగా జరిగాయి.సాయంత్రం అమ్మవారికి ధనలక్ష్మి పూజా కార్యక్రమాన్ని చేసి బాణాసంచా కాల్చి పూజలు చేసి సంబరాలు జరుపుకున్నారు. భక్తులందరూ కూడా సేవించి తరించారు.ఆలయ ఈవో రవికుమార్ ఆధ్వర్యంలో ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు,ఇతర అర్చకులు, ఆలయ అధికారులు రఘు,సీతయ్య,చంద్రమోళి తదితరులున్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయం

**రాజాపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**



శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా అమరులైన పోలీసుల త్యాగం చిరస్మరణీయమైందని స్థానిక సబ్‌ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ అన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రాజపేట మండల కేంద్రంలో ఎం.ఇ.ఎఫ్ నేత ఇంజ మహేష్, బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ఇందిరాగాంధీ విగ్రహం నుండి గాంధీ కూడలి వరకు భారీర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జూకంటి ప్రవీణ్‌కుమార్,ఇంజ మహేష్ లు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల వారోత్సవాలను జయప్రదం చేయాల్సిన బాధ్యత నేటి సమాజంపై ఉంది అన్నారు.పోలీస్ అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ చీర మహిపాల్,కానిస్టేబుల్లు రాజునాయక్,మహేష్,స్థానిక యువజన సంఘం నాయకులు గంధ మల్ల సురేష్, మాంటిస్సోరి అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తి, శ్రద్ధలతో ఘనంగా దీపావళి

**రాజాపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**



దీపావళి పండగ లక్ష్మి పూజలు ఆదివారం రాజపేట మండల ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదాయంగా, ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామున తలస్నానాలు చేసి శాస్త్రోక్తంగా పూజలు చేశారు. తులసి అమ్మవారి కి మంగళహారతులు ఇచ్చి,బాణాసంచా కాల్చారు.రాత్రి వేళలో వ్యాపారస్తులు తమ వ్యాపార సంస్థల్లో లక్ష్మీపూజలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా దుకాణాలను పూలమాలలో,పచ్చని తోరణాలతో,విద్యుత్తు దీపాలతో అందం గా అలంకరించుకున్నారు.మిఠాయిలు పంపిణీ చేశారు.

## దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దు

**ఆలేరు,అక్టోబర్21,ప్రభాతవార్త:**



దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని ఆలేరు పిఎసిఎస్ చైర్మన్ మొగలగాని మల్లేశం అన్నారు. మంగళవారం ఆలేరు మండలం గొలనుకొండ గ్రామం లో పిఎసిఎస్ అధ్యర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను అయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. రైతులు తాలు పట్టిపెళ్ళాలు లేకుండా చూసుకొని కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధర ఏ గ్రేడు 2389 రూపాయలు పొందాలన్నారు. కొనుగోలుకేంద్రంలో టార్పిండ్లు,గన్నిబ్యాగులు, అందుబాటులో ఉన్నాయన్నా రు.ధాన్యం ఆరబోసి మ్యాచర్ వచ్చే విధంగా చూసుకుని కొనుగోలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్లు బిసా కృష్ణంరాజు,మారుపెల్లి బిక్షపతి, సీఈవో వెంకటరెడ్డి,రైతులు హరిబాబు,కృష్ణమూర్తి, కుమార్, శ్రీనివాస్, బాబు రెడ్డి, రామకృష్ణారెడ్డి,మధు,మైసయ్య,నాగరాజు రెడ్డి,రామ్ మల్లయ్య, రామ చంద్రయ్య, నరసయ్య,లక్ష్మారెడ్డి,నిర్వాహకురాలు రజిత పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు బాలలక్ష్మీ జన్మదిన వేడుకలు



**రాజాపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త:** రాజపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు,జిల్లా నాయకురాలు ఎడ్ల బాలలక్ష్మి జన్మదిన వేడుకలు సోమవారం రాజపేట మండల కేంద్రంలో జరుపుకున్నారు.మొదటగా మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ బొకే అందజేసారు. అనంతరం కేక్ కట్ చేయించి,బహుమతులు అందజేశారు.పట్టణశాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, జలసాధన సమితి కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్,మాజీ ప్రజాప్రతినిధుల ఫోరంజిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్,సకినాల ఉపేందర్, బాబులున్నారు.అనంతరం మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్,ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు,బిళ్ళకుదురు రాజు,గజ్జెలరాజు,బాబు, తదితరులున్నారు.




## క్షేత్రపాలక ఆంజనేయ స్వామికి ఆకు పూజ

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 21,ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో మంగళవారం నిత్యారాధనలతో పాటు క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామిని కొలుస్తూ ఆకుపూజ పర్వాలను శాస్త్రో క్తంగా నిర్వహించారు.యాదగిరిగుట్ట పై అనుబంధ శివాలయం చెంతన ఉన్న క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామికి ఆకుపూజను నిర్వహించారు. హనుమంతు డిని సింధూరంతో అలంకరించి అభిషేకించారు. తమలపాకులతో అర్చించి లలితాపారాయణం చేశారు ఆంజనేయస్వామికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటిపండ్లను నైవేధ్యంగా సమర్పించారు.పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## పెండింగ్ బిల్లులు త్వరలో ఇప్పిస్తా

**మదర్ డైరీ డైరెక్టర్ సందిల భాస్కర్ గౌడ్**

**రాజాపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**



మదర్‌డైరీ రైతుల పెండింగ్ పాల బిల్లులు త్వరలోనే ఇప్పిస్తానని దీపావళి పండుగ సందర్భంగా మాట ఇస్తున్నట్లు మదర్ డైరీ డైరెక్టర్ సందిల భాస్కర్ గౌడ్ హామీ ఇచ్చారు.ఆదివారం రాజాపేట పాల సొసైటీ కార్యాలయంలో దీపావళి వేడుకలు రైతులతో కలిసి సంతోషంగా జరుపుకున్నారు. పండుగ సందర్భంగా పార్టీ రైతులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ సొసైటీ సభ్యులందరికీ దీపావళి కానుకలు బహుకరణ చేసారు.ఈ సందర్భంగా మదర్‌డైరీ డైరెక్టర్ మాట్లాడుతూ మదర్ డైరీ కి పూర్వ వైభవం అతి త్వరలో వస్తుందని,రైతు కళ్ళల్లో ఆనందం చూడడమే మదర్ డైరీ లక్ష్యమన్నారు. ప్రైవేట్ డైరీలనునమ్మి పాడి రైతులు మోసపోవద్దన్నారు.ఈకార్యక్రమంలో పాడి రైతులు, మాజీ చైర్మన్లు పాల్గొన్నారు.

## కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

**తుర్కపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో మంగళవారం కుమ్మర సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామకమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షునిగా దేవరుప్పల బాలయ్య,గౌరవ అధ్యక్షునిగా దేవరుప్పల రాములు,ఉపాధ్యక్షులుగా అల్లందుర్గం సత్యనారాయణ, దేవరూపాల చిన్న ఐలయ్య,ప్రధాన కార్యదర్శిగా దేవరుప్పల శ్రీధర్, కోశాధికారిగా మల్లేష్, గౌరవ సలహాదారునుగా గోపాల్,ఎల్లయ్యలను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవరుప్పుల ఐలయ్య,జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు దేవరుప్పల మల్లేష్,మండల ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శివరాములు,కోశాధికారి జాగిల్లపురం సత్తయ్య,ప్రచార కార్యదర్శి కొలనుపాక కొండల్,గ్రామకమిటీ కార్యవర్గసభ్యులు దేవరుప్పల పెద్దరాములు, ఐలయ్య, శ్రీను,నరసింహులు,రాజు,ఆంజనేయులు,చిన్న ఎల్లయ్య,చిన్న శీను, నాగరాజు,భాస్కర్, బాలకృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి పండుగ వేడుకలు

**కోదాడ టౌన్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:** కోదాడ పట్టణంలో దీపావళి పర్వదినాన్ని సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు .ఈ సందర్భంగా పలువులు తమ ఇళ్లల్లో లక్ష్మీదేవి పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయాలను సందర్శించుకు నీ ప్రత్యేక పూజలు జరిపారు. సాయంత్రం వారి వారి ఇళ్ళ ముందు ప్రమిద దీపాలను వెలిగించి అనంతరం బాణ సంచాలను కాల్చారు. పండగ సందర్భంగా పట్టణంలోని స్వీట్ దుకాణాలు బాణసంచా విక్రయ దుకాణాలు సందడిగా కనిపించాయి.




## ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ

*నాగారం అక్టోబర్ 21 ప్రభాత వార్త.*

మండల పరిధిలోని వర్ధమానకోట గ్రామంలో మంగళవారం మండలం పశువైద్య వైద్యాధికారి ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జిల్లా సహాయ సంచాలకులు డాక్టర్ బి వెంకన్న పాల్గొని మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి అవకుండా రైతులు వ్యాక్సిన్ వేయించుకోవాలని తెలిపారు గా లి కుంటి వ్యాధి సోకిన పశువులలో నోటి ద్వారా శోంగ కారడం ఎద కు రాకపోవడం ఇలాంటి లక్షణాలు ఉంటాయి పేర్కొన్నారు



అనంతరం 56 తెల్ల పశువులకు 40 నల్ల పశువులకు టీకాలను పంపిణీ వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ బి రవి మురళి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భీమిరెడ్డి నరసింహారెడ్డి పోరాట ఫలితమే శ్రీరాంసాగర్ రెండవ దశ సాధన

*తుంగతుర్తి. అక్టోబర్ 21. ప్రభాతవా*



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కృష్ణ ,గోదావరి నది జలాల అను సంధానకర్త భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత సామాజిక న్యాయ రథసారథి విప్లవాల ఎర్ర సూర్యుడు కరివిరాల కొత్తగూడెం ఎర్రజెండా ముద్దుబిడ్డ శ్రీరాంసాగర్ రెండవ దశ సాధన సాధించిన పోరాటాల భీముడు ఎం సి పి ఐ యు పొలిటి బ్యూరో సభ్యులు అమర జీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు నామకరణం చేయాలని ఎం సి పి ఐ యు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ బి.యన్ రెడ్డి సాయుధ పోరాటం నుండి మొదలుకొని రెండుసార్లు ఎమ్మెల్యేగా మూడుసార్లు ఎంపీగా 25 సంవత్సరాలు ప్రజా ప్రతినిధిగా ఎన్నికై చట్టసభలలో ప్రజల పక్షాన పోరాడిన వ్యక్తి అనిఅన్నారు మే 16న సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన బి.ఎన్.రెడ్డి సంతాప సభలో ఆనాటి హోంశాఖ మంత్రి జానారెడ్డి మాజీ మంత్రి దామోదర్ రెడ్డి ప్రభుత్వం తరఫున ఎస్సారెస్పీ కాలువకి బి.యన్ రెడ్డి పేరు పెడతామని ప్రకటించిన విషయం ప్రజలు మర్చిపోలేదని గుర్తు చేశారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేకసార్లు ఉమ్మడి జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి , తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ కు ఎస్సారెస్పీకాలువకు భీమిరెడ్డి పేరు పెట్టాలని వినతిపత్రాలు ఇవ్వటం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు బి.యన్.రెడ్డి వర్ధంతి సభలో హాజరై అసెంబ్లీలో చర్చించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు భీమిరెడ్డి పేరు పెట్టిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.ర్నా రెడ్డి దామోదర్ రెడ్డి దశ దినకర్మలకు వచ్చిన ముఖ్యమంత్రి తొందరపడి కాలువకు దామోదర్ రెడ్డి పేరు ప్రకటించారని పునర్ ఆలోచించి ఆ ప్రకటనను వెనక్కి తీసుకొని శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు నామకరణం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్ సరఫరాల అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్



*తుంగతుర్తి. అక్టోబర్ 21. ప్రభాతవా*

విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ నుసరఫరా చేయాలనే లక్ష ్యంతో విద్యుత్ అధికారులు బస్తీబాట నిర్వహిస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ సురేందర్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని బండరామారం గ్రామంలో విద్యుత్ సమస్యలనుగుర్తించి పరిష్కరించి మాట్లాడుతూ ఇక మీదట ప్రతి మంగళ, గురు, శని వారాలు విద్యుత్ అధికారులు బస్తీబాట నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్లు, హెల్పర్లు, రైతులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ, పిఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాలకు అప్పజేప్పాలి

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్21(ప్రభాత వార్త)*

రాష్ట్ర వ్యాప్తంగా 33జిల్లాలలో 1000ప్రీ ప్రైమరీ స్కూల్స్ మరియు 14 జిల్లాల్లో 56 పీఎం శ్రీ పాఠశాలలను రాష్ట్ర ప్రభుత్వం శాంక్షన్ చేస్తూ వాటిని విద్యశాఖకి అప్పజేప్పాలని తీసుకొన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ అర్వపల్లి అంగన్వాడీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి బాలునాయక్ కు వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా 6సంవత్సరాల పిల్లలకు విద్యతో పాటు శారీరక పుష్టి కూడా అవసరం కాబట్టి ఈ పిల్లల బాధ్యతను విద్యాశాఖకు కాకుండా ఐసీడీస్కు అప్పజేప్పాలని అంతే కాకుండా ప్రత్యేకంగా విద్యవాలంటీర్లను నియమించాలనే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, అంగన్వాడీ



సిబ్బందికి సంబంధంలేని అదనపు బాధ్యతలను అప్పాజెప్పవద్దని, వాలంటీర్లకు ఇవ్వడానికి నిర్ణయించిన వేతనాలను అంగన్వాడీ సిబ్బందికి ఇవ్వాలని,అంగన్వాడీ కేంద్రాలలో ఖాళీగా వున్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఖమ్మంపాటి ధనలక్ష్మి ్మ, దాసరి సునంద, బందెల భాగ్యమ్మ హెల్పర్స్ ఈదుల స్వర్ణ, దావుల అరుణ పాల్గొన్నారు

## కబడ్డీ క్రీడల్లో రాణించిన జక్కి శ్రీకర్ ను అభినందించిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

*తుంగతుర్తి. అక్టోబర్ 21. ప్రభాతవా*



మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జక్కి శ్రీకర్ అండర్14 విభాగంలో ర్నాష్ట్రలో ఇటీవల జరిగిన కబడ్డీ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు.మంగళవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి విద్యార్థి శ్రీకర్ ను పూలమాలతో సన్మానించి ప్రశంస పత్రం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ బోయిని లింగయ్య, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొండగడుపుల యాకయ్య, ఉపాధ్యాయులు రాజన్న, సహదేవ్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారు

**టీఆర్పీ రాష్ట్ర కార్యదర్శి వట్టే. జానయ్య యాదవ్**

*సూర్యాపేట టౌన్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వట్టే జానయ్య యాదవ్, మాట్లాడుతూ రాజకీయ పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూసి, వారి నిజమైన అభివృద్ధిని పూర్తిగా నిరక్ష ్యం చేస్తున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు.ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిన బాధ్యత వహించాలనే డిమాండ్ చేస్తూ ఆయన అన్నారు. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 9 మోసపూరిత కుట్రగా పేర్కొంటూ, బీసీల హక్కులను హరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీసీలు విద్య, ఉపాధి, రాజకీయ రంగాలలో వెనుకబడిపోవడానికి కారణం అన్ని పార్టీల నిరక్ష ్యమేనని, బీసీలకు నిజమైన న్యాయం జరగాలంటే వారు ఐక్యంగా నిలబడాలి అని జానయ్య యాదవ్, పిలుపునిచ్చారు.టీఆర్పీ పార్టీ ఎల్లప్పుడూ బీసీల హక్కుల కోసం నిత్యం పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన బిసి బంద్ పాక్షి కంగా విజయవంతమైందని, అయితే మెజార్టీ బిసి ఓట్లతో గెలిచిన నాయకులు కూడా బంద్ కార్యక్రమంలో పాల్గొనకపోవడం



దురదృష్టకరమని అన్నారు.బీసీలను మోసం చేసే కుట్రలు ఎంత జరిగినా, మా పోరాటం ఆగదు. బీసీలకు వారి గౌరవం, హక్కులు సాధించే వరకు టీఆర్పీ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుంది" అని వట్టె జానయ్య యాదవ్, స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో టీ అర్ పి నాయకులు చాంద్ పాషా,మీర్ అక్బర్ , కుంభం నాగరాజు , అన్నపర్తి రాజేష్, ఆవుల అంజయ్య, శివ , బొమ్మగాని సైదులు గౌడ్, వల్లాల సైదులు, సైదులు, మల్లేష్, , సుమన్, కోటి, వల్లాల బుచ్చయ్య, గుంటూరు విజయ్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి రామ్ రెడ్డి దామారెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి నివాళులు

తుంగతుర్తి. అక్టోబర్ 21. ప్రభాతవా



తుంగతుర్తి మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి నివాసంలో సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,దివంగత నాయకుడు ర్నా రెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటానికి మంగ ళవార ం.నల్గొండ. ఖమ్మం వరం గల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకుడు అంటే రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అని అన్నారు అలాంటి నాయకుడు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. దామోదర్ రెడ్డి గారి ఆశయాలను ప్రతి ఒక్కరు నెరవేర్చాలని అన్నారుఏఐసీసీ సభ్యులు ర్నా రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారుఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు తంగేళ్ళ జితేందర్ రెడ్డి, తీగల నరేష్. పి ఆర్ టి యు పత్రికా సంపాదకులు ధర్మారపు వెంకటయ్య. రామలింగారెడ్డి. వీరబాబు. శివశంకర.డివిజన్, మండల, భాద్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ యోగా షిరిడి సాయిబాబా మందిరంలో దీపోత్సవం

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్21(ప్రభాత వార్త)*

సాయిబాబా మందిరంలో దీపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దీపావళి పండుగ పురస్కరించుకొని మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో 350 దీపాలను వెలిగించి వారి కోరికలు నెరవేరాలని సాయిబాబాను వేడుకొన్నారు. అదే విధంగా జాజిరెడ్డిగూడం మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలు దీపావళి పండుగను ఘనంగా జరుపుకొన్నారు. ఇంటి ముందర దీపాలు వెలిగించి బాణాసంచా కాలుస్తు ఉత్సాహంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గిరి, సాయిరాం భక్తులు పాల్గొన్నారు.



## మురికి కాలువలు చెత్తాచెదారం శుభ్రం చేయండి. .కేతేపల్లిలో మురికి కాలువలు చెత్తాచెదారంతో కంపు కొడుతున్న వైనం... చూసి చూడనట్టు గ్రామపంచాయతీ సిబ్బంది...!

*!ప్రభాత వార్త కేతేపల్లి అక్టోబర్ 21*



కేతేపల్లి గ్రామంలో పదవ వార్డులో గత 15 నెలల నుండి మురికి కాలువలు చెత్తా చెదారంతోనిండిఉన్నాయి. మున్సి పాలిటీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన కూడా చూసి చూడనట్టు వ్యవ హరి స్తున్నారు. వర్షాకాలం రావడంతో ఈగ లు దోమలతో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు. మురికి కాలువ నుండి గోడ కూలిపోయే ప్రమాదం ఉన్న కూడా మున్సి పల్ సిబ్బంది పట్టించుకోవడం లేదు. కేతేపల్లి అన్ని వార్డులలో ఇదే సమస్యగా ఎదుర్కొంటున్నారు. గ్రామపంచాయతీకి ట్రాక్టర్ ఉన్నా కూడా చెత్త తీసుకెళ్లి డంపు చేయడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే మురికి కాలువలు చెత్తాచెదారం శుభ్రం చేయాలని కేతేపల్లి కాలనీవాసులు కోరుకుంటున్నారు.

## కపాస్ కిసాన్ యాప్లో స్లాట్ బుక్ చేసుకోవాలి

*డిండి, అక్టోబర్ 21, ప్రభాతవార్త,*



పత్తి పండించిన రైతులు తమ పత్తిని సీసీఐకి విక్రయించాలంటే ముందుగా ప్లే స్టోర్ నుంచి కపాస్ కిసాన్ మొబైల్ యాప్ను డౌన్లోడ్ చేసుకోవాలని ఏవో రెహనా సూచించారు. మొబైల్ నంబర్ తో లాగిన్ అయి రైతులు తప్పనిసరిగా స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. స్లాట్ బుక్ అయిన తేదీకి మాత్రమే మిల్లుకు పత్తి తీసుకురావాలని, లేకపోతే కొనుగోలు చేయడానికి అవకాశం ఉండదని ఏవో స్పష్టం చేశారు.

## ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు మృత్యుతో పోరాడుతున్న యువకుడు

*నార్కెట్ పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 21*



నార్కెట్పల్లి పట్టణ కేంద్రానికి చెందిన దుర్గం రుషికేశ్ సోమవారం రాత్రి జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రస్తుతం ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు.డాక్టర్లు ఆయనకు బ్రెయిన్ ఆపరేషన్ చేయాలని చెప్పారు. ఆపరేషన్ మరియు చికిత్సకు సుమారు ..7 లక్షల రూపాయలు అవసరం అవుతుంది కానీ తల్లిదండ్రుల ఆర్థిక స్తోమత కారణంగా చికిత్స ను చేయించలేక ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని నమ్ముతూ అటువంటి ఆపన్న హస్తాల కోసం ఆ కుటుంబ సభ్యులు ఎదురుచూస్తూ ఉన్నారు.ఎవరైనా తమకు తోచిన విధంగా సహాయం అందించి తమకుమారుని ఈ ఆపద నుంచి బయటపడేలా చేయాలని కోరుతున్నారు. దాతలు ఎవరైనా సహాయం అందించడానికి అకౌంట్ నెంబర్. 75590100015094 ఐ ఎఫ్ ఎస్ సి బి ఏ ఆర్ బి జీరో జేఎస్ ఏ హెచ్ ఇ, ఫోన్ పే గూగుల్ పే.6302581510, చేరుపల్లి గౌతమ్,8309746590 బారీ మనీ,8179120924 గడ్డం రమ్య నెంబర్లపై దాతలు తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం అందజేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## ఘనంగా లయన్ సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు



*కట్టంగూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త,*

పిఎంజెఎఫ్ లయన్ సతీష్ కుమార్ కోడె, సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రమైన కట్టంగూర్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు చిక్కు శేఖర్ కేక్ కట్ చేసి చిన్నారులకు, వృద్ధులకు క్లబ్ సభ్యులకు స్వీట్స్ పంపిణీ చేశారు. అదే విధంగా క్లబ్ సభ్యులు బొడ్డుపల్లి వెంకన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు చిక్కు శేఖర్ మాట్లాడుతూ సతీష్ కుమార్ ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యను అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు. క్లబ్ అభివృద్ధికి ఆయన చేసిన కృషి వెలకట్టలేనిది కొనియాడారు. ఆయురారోగ్యాలతో, క్లబ్బులను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, ట్రెజరర్ పోగుల రాములు, సభ్యులు ఐతగోని లక్ష్మీ మ్నారా యణ, ఆకవరం బ్రహ్మచారి, మంగదుడ్ల శ్రీనివాస్, చెరుకు శ్రీనివాస్ ఇతరులు ఉన్నారు.

## కేజీబీవీని సందర్శించిన ఆర్డీవో అశోక్ రెడ్డి



*కట్టంగూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త,*

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం నల్లగొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కేజీబీవీ కట్టంగూర్ లో నిర్మాణ పనులను పరిశీలించి పురోగతిని సమీక్షి ంచారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న విద్య, ఆహారం గురించి, సౌకర్యాలను గురించి అడిగి తెలుసుకున్నారు. మెను చాటులను తనిఖీ చేశారు. అదేవిధంగా స్టోర్ రూమ్ను సందర్శించి కూరగాయలను, సామాగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్టీవో వెంట మండల తహశీల్దార్ పుష్పలత, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి నీలాంబరి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:*



నిరుద్యోగ యువత కు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించ డమే లక్ష ్యంగా కృషి ప్రజా ప్రభు త్వం కృషి చేస్తుందని భారీ నీటి పారుదల, పౌరసర ఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమా ర్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలోని ఈనెల 25న ఉద్యోగ మేళ నిర్వహించే పెరల్ ఇన్ఫినిటీ పాఠశాలను పరిశీలించి అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇటీవల గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగాల నియామక పరీక్ష విజయవంతంగా నిర్వ హించి ఎంపికైన అభ్యర్థు లకు నియామక పత్రాలు అందజే యడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు సుమా రు 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. అంతే కాకుండా ప్రైవేటు రంగం లో భారీ సంఖ్యలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేం దుకు పారిశ్రామిక రంగాలకు రాయితీ ఇచ్చి ప్రోత్సహిస్తున్నట్లు తెలి పారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య అతిపెద్ద సవాల్ గా మారిందని తల్లిదండ్రులు రేయ నక పగలనక కష్టపడి ఆస్తులను అమ్మి పిల్లల భవి ష్యత్తు కోసం కష్టపడుతూ డిగ్రీలు బీటెక్ ల చదువులు చదివించి వారికి ఉద్యోగాలు రావటం లేదని బాధపడుతూ తన వద్దకు వస్తున్న ఎంతోమంది తల్లిదండ్రులను చూసానని అన్నారు. అందుకే పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలోని డీట్ (డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి ఆఫ్ తెలంగాణ ) సింగరేణి కాలరీస్ వార్ల సహకా రంతో హుజూర్ నగర్ లో ఈ నెల 25 న దేశంలోనే భారీ జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నామని సంతోషంగా తెలిపారు. ఇప్ప టికే 205 కంపెనీలు ముందుకు వచ్చాయని అందు లో 9,500 మంది అభ్యర్థులు జాబ్ మేళా కోసం రిజిస్ట్రే షన్ చేసుకున్నట్లు తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పరిశ్రమలు జాబ్ మేళాకు హాజరవ్వాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వ్యక్తి గత ఆసక్తితో ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తున్నామని ఈ సంద ర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ జాబ్ మేళాకు వచ్చే అభ్యర్థులకు ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనంతోపాటు సాయంత్రం టిఫిన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు పార్కింగ్ సమస్య లేకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యం లో పటిష్టమైన ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలి పారు. రిజిస్ట్రేషన్ ముందస్తుగా చేసు కొనని అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రిజిస్ట్రే షన్ చేసుకునేలా ప్రత్యేక కౌంటర్ల ను ఏర్పాటు చేశామని, అలాగే కంపెనీ స్టాల్స్, భోజనా లు వద్ద స్థానిక నాయకులతో కమిటీ వేసి ఎలాంటి అవసరం కలక్కుండా శ్రద్ధ తీసుకుంటున్న ట్లు తెలుపుతూ కార్యక్రమాన్ని విజయ వంతంగా చేయాలని తెలిపారు. జాబ్ మేళాను విజ యవంతం చేయుటకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పత్రికా ప్రకటన లు,పాంప్లెట్లు, బస్సులకి వాల్ పోస్టర్లు ఏర్పాటు చేస్తూ పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తు న్నామని పార్టీల కతీతంగా అందరూ సహకరించాలని కోరారు. ఈ అవకాశాన్ని యువత సద్విని యోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ డీట్ ప్రతినిధి వంశీ, సింగరేణి ప్రతినిధి చందర్ ఆర్డీ వో లు వి శ్రీనివాసు లు, సూర్యనారాయణ, జిల్లా అ ధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు



## మాగంటి సునీతకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి...!!

*ప్రభాతవార్త నకిరేకల్ అక్టోబర్ 21*

బోరబండ డివిజన్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత కి మద్దతుగా మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ బోరబండ బస్టాండ్ లో గల బస్తీ దవాఖానాను వారు సందర్శించారు, అక్కడి వైద్య సిబ్బందితో సమావేశమై జీతాల చెల్లింపులో ఆలస్యాలు, సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరంగా తెలుసుకున్నారు. కేసీఆర్ హయాంలో బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఇంటి వద్దే వైద్యం అందించే సదుపాయం కల్పించారనీ అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దవాఖానలను పూర్తిగా నిరక్ష ్యంగా చేస్తోంది, వైద్య సిబ్బందికి 6 నెలలుగా జీతాలు చెల్లించక ప్రజారోగ్య వ్యవస్థను స్తంభింపజేసింది అని మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తే బస్తీ దవాఖానలను మరింత బలోపేతం చేసి, ప్రజల ఆరోగ్య భద్రతకు కట్టుబడి ఉంటుందనీ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి మాగంటి సునీతని గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధికి తోడుగా కేసీఆర్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలి అని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, వార్డ్, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వర్షంతో ఐకెపి కేంద్రాలలోరైతులు ఆగమాగం

తుంగతుర్తి . అక్టోబర్21. ప్రభాతవా

మండలంలో సోమవారం సాయంత్రంకురిసిన వర్షానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోకి వచ్చిన ధాన్యం తడిసి ముద్దయింది. ఆరుగాలం కష్టించి రైతు పండించిన పంట ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యం తడిసి ముద్ద కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి తీరా చేతికి వచ్చిన పంటతడవడంతో రైతుల బాధ వర్ణనాతీతం . వర్షానికి వరి పంట చాలా ప్రాంతాలలో నేలకు ఒరిగింది దీంతో వరి కోయడానికి కూడా ఇబ్బందికరంగా మారింది. పెట్టిన పెట్టుబడి



కూడా రాదేమో అని రైతులు ఆందోళనకు గురవుతున్నారు..తడిచిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

## నిరుద్యోగ యువత జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి

.నూతనకల్.. అక్టోబర్ 21 ప్రభాతవార్త.


.నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై నాగరాజు నిరుద్యోగ యువతకి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 25 10 2025 న హుజూర్నగర్ లోని పేర్ల ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ రిజిస్టార్ కార్యాలయం వద్ద మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారని జాబ్ మేళా యందు సుమారు 150 కంపెనీలు పాల్గొనడం జరుగుతుందని దీనిలో భాగంగా 2000 నుంచి 5000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వారు తెలిపారు. ఈ జాబ్ మేళాని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. జాబ్ మేళాకి వెళ్ళవలసిన వారు నూతనకల్ పోలీస్ స్టేషన్ నందు సంప్రదించినట్లయితే పోలీసు వారి తరఫున ఉచిత రవాణా సౌకర్యం, భోజన సౌకర్యం కల్పించబడునని అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే మండల పోలీస్ స్టేషన్ నందు సంప్రదించగలరని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు

..మోతె అక్టోబర్ 21 ప్రభాత వార్త

గుర్తు తెలియని వ్యక్తులు గొరైలను ఎత్తుకెళ్లిన సంఘటన మండలంలోని హుస్సేనాబాద్ గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎల్లబోయిన శేఖర్ తన 150 గొరైలను రోజు మాదిరిగానే తన కొట్టంలో గొరైలను ఉంచాడు. తెల్లవారి జామున వెళ్లి గొర్రె పిల్లలను పాలకు వదిలాడు. తల్లులు కనపడకపోవడంతో పిల్లలు అరవడం మొదలెట్టాయి. అనుమానం వచ్చి చూడగా 10 గొర్రెల తో పాటు 2 పొట్టేళ్ల గుంపులో కనిపించలేదు. గొరైలు గుర్తుతెలియని వ్యక్తులు తీసుకెళ్లినట్లు గుర్తించారు. సుమారు వీటి విలువ 2 లక్షలు ఉంటుందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.

## ఘనంగా దీపావళి చెడు పై మంచి సాధించిన విజయం





మిర్యాలగూడ. అక్టోబర్ 21 ప్రభాతవార్త

చెడు పై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దీపావళి వేడుకలు సోమవారం మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. దీపావళి వేడుకల్లో భాగంగా ఇంటి ఆడపడచులు చిన్నారులు కొత్త బట్టలు ధరించి తమ సోదరులకు దీపాలతో నివాళిలు పట్టి దీవెనలు అందించారు. ఒకరికొకరు మిఠాయిలు పంచుకోగా కొందరు ఆనవాయితీ ప్రకారం వ్రతాలు నోము పూజలు జరుపుకున్నారు. సాయంత్రం ఇంటి ముంగిళ్ళల్లో దీపాలు వెలిగించి విరజిమ్ముతున్న దీప కాంతుల నడుమ భారీ స్థాయిలో బాణాసంచా పెల్చారు. బాణాసంచా మోతలతో ఊరు వాడ దద్దరిల్లాయి. ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్ దంపతులు, రమా నర్సింగ్ లో డాక్టర్ రమాదేవి వెంకట్ యాదవ్ ఆధ్వర్యంలో ఆస్పత్రి బృందం , వివిధ గ్రామాలలో ఘనంగా దీపావళి సంబరాలు తమ నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి

## ఘనంగా దీపావళి వేడుకలు

తుంగతుర్తి . అక్టోబర్ 21. ప్రభాతవా



మండలంలో ఆయా గ్రామాలలో దీపావళి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. దీపావళి సందర్భంగా ప్రజలు తమ తమ గృహాల ముందు ఆనందోత్సవాల మధ్య దీపాలను వెలిగించారు. సాయంకాలం చిన్నారులు పెద్దలు తమ తమ గృహాలు ముందు బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం



పెన్ పహాడ్, అక్టోబర్ 21 ( ప్రభాతవార్త )

అన్నం పరబ్రహ్మ స్వరూపం అని బిఆర్ఎస్ అన్నారం బ్రిడ్జి గ్రామ శాఖ అధ్యక్షుడు మీసాల లింగయ్య అన్నారు. మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలోని అయ్యప్ప స్వాములకు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల లింగయ్య పుట్టినరోజు సందర్భంగా మంగళవారం స్థానిక సీతారాముల వారి దేవాలయంలో మీసాల లింగయ్య కళమ్మ దంపతులు ఘనంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం గొప్ప దానాలలో ఒకటిగా పరిగణించబడుతుంది అని, మరియు అయ్యప్ప భక్తులకు ఈ సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు జెల్ల సాయి, రామినేని ఆనంద్ మరియు అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న ట్రాక్టర్ను ఢీకొన్న బైకు....

## యువకుడు మృతి, ప్రాణాపాయ స్థితిలో మరొకరు

నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 21

నిత్యం రద్దీగా ఉండే నార్కట్పల్లి అమ్మనబోలు రోడ్డుపై చీకటి కావడంతో సరైన వెలుతురు లేకపోవడం వల్ల ఘోర రోడ్డు ప్రభ ప్రమాదం సంభవించింది. సోమవారంరాత్రి 10:30 సమయంలో నార్కట్పల్లి గ్రామానికి చెందిన కొత్త చంద్రశేఖర్ తండ్రి యాదయ్య వయసు 21 సంవత్సరాలు మరియు అతని స్నేహితుడు హృషికేష్ ఇద్దరు కలిసి టి జి 05 బి 5652 నెంబర్ గల యాక్టివా పై మాద ఎదవల్లి నుండి నార్కట్పల్లికి వస్తుండగా నార్కట్పల్లి దగ్గరలోని కల్వర్టు వద్ద గ్బి 05 గేని 4345 నెంబర్ గల ట్రాక్టర్ను దాని డ్రైవర్ నిర్లక్ష్యంగా ఎలాంటి సిగ్నల్స్ ఇవ్వకుండా రోడ్డుపై ఆపి ఉండగా చంద్రశేఖర్ తన యొక్క యాక్టివా బైక్ని టాక్టర్కు వెనుక నుండి గుద్దుకొని క్రింద పడగా ఇద్దరికీ గాయాలైనాయి. ఇద్దరిని చికిత్స నిమిత్తం నార్కట్పల్లి కామినేని హాస్పిటల్ తీసుకువెళ్లగా అక్కడ కొత్త చంద్రశేఖర్ చనిపోయినాడు అని డాక్టర్లు నిర్ధారించారు . చంద్రశేఖర్ తండ్రి ఫిర్యాదు మేరకు నార్కట్పల్లి ఎస్సై డి క్రాంతి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. రాత్రి సమయంలో ప్రయాణించేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు.

## మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

తుంగతుర్తి . అక్టోబర్ 21. ప్రభాతవా



ఈనెల 25న హుజూర్నగర్ లో నిర్వహించేమెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ దయానందం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు మెగా జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడుతూ ఈ జాబ్ మేళాతో దాదాపు 5వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆసక్తిగల నిరుద్యోగులు సకాలంలో ఈనెల 25న హుజూర్ నగర్ లోని పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ యాదగిరి, ఆర్ఐలు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ జోహార్, శ్రవణ్, మహేష్, జీపీఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నారసింహుని నిత్యరాబడి రూ.12,13,145.

యాదగిరిగుట్ట, అక్టోబర్ 21, ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం మంగళవారం ఆదాయం రూ, 12,13,145.వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు. కల్యాణ కట్ట ద్వారా రూ,18,500 ,ప్రధాన బుకింగ్.రూ,51,756, కైంకర్యాలు. రూ, 1,000,సుప్రభాతం.రూ,3,700 ,బ్రేక్ దర్శనం.రూ,88,800,శ్రీ సత్యనారాయణ వ్రతాలు.రూ,62,000 ,వాహన పూజలు.రూ,9,100, ,వి. ఐ. పి దర్శనం 150 .రూ,1,50,000 ,ప్రచారశాఖ నుండి రూ,6,00 0,పాతగుట్ట.రూ,13,630 ,కొండపైకి వాహనప్రవేశం ద్వారా రూ,1,72,500, యాదఋషి నిలయం.రూ,20,999, సువర్ణపుష్ప అర్చన.రూ,31,800, శివాలయం.రూ,6,000,శాశ్వత పూజలు. రూ,2,500,పుష్కరిణి. రూ. 400,ప్రసాద విక్రయం.రూ,5,59,020, లాకర్స్.రూ,340, అన్నప్రసాదం. రూ,10,700, ఇతరములు. రూ, 4,400. వచ్చినట్లు!!వివరించారు.

## మాగంటి సునీతకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి...!!

ప్రభాతవార్త నకిరేకల్ అక్టోబర్ 21

బోరబండ డివిజన్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత కి మద్దతుగా మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ బోరబండ బస్టాండ్ లో గల బస్తీ దవాఖానాను వారు సందర్శించారు, అక్కడి వైద్య సిబ్బందితో సమావేశమై జీతాల చెల్లింపులో ఆలస్యాలు, సిబ్బంది ఎదుర్కొం టున్న ఇబ్బందులను వివరంగా తెలుసుకున్నారు. కేసీఆర్ హయాంలో బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఇంటి వద్దే వైద్యం అందించే సదుపాయం కల్పించారని అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దవాఖానాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది, వైద్య సిబ్బందికి 6 నెలలుగా జీతాలు చెల్లించక ప్రజారోగ్య వ్యవస్థను స్తంభింపజేసింది అని మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తే బస్తీ దవాఖానలను మరింత బ లోపేతం చేసి, ప్రజల ఆరోగ్య భద్రతకు కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి మాగంటి సునీతని గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధికి తోడుగా కేసీఆర్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలి అని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేటి ప్రశాంత సమాజం పోలీసు త్యాగఫలం

.సూర్యాపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త:



పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్స వం పురస్కరించుకొని ఈరోజు సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీసు అమరవీరులకు ఘనమైన నివాళి ఘటిస్తూ వారి స్మృతిలో పరేడ్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఐఏఎస్ హాజరై జిల్లా ఎస్పీ నరసింహ,తో కలిసి పోలీసు అమరవీరులకు పుష్ప గుచ్చాలతో శ్రద్ధాంజలి ఘటించారు. పోలీసు సిబ్బంది, అధికారులు తమ స్మృతి పరేడ్‌తో నివాళులు అర్పించారు, పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని వారి సంక్షేమానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ తెలిపారు, 2015 సం. ఏప్రిల్ ఒకటవ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రం కొత్త బస్టాండ్ వద్ద ఉగ్రవాదుల దాడిలో అమరులైన కానిస్టేబుల్ లింగయ్య మరియు హోంగార్డు మహేశ్వర్ కుటుంబాలకు 200 గజాల చొప్పున ఇంటి స్థలాన్ని కేటాయించి వారికి పట్టా అందించారు. జిల్లాలో అమరులైన హెడ్ కానిస్టేబుల్ బడే సాహెబ్, కానిస్టేబుల్ లింగయ్య హోంగార్డు మహేశ్వర్ ల పిల్లలకు చదువుల ఖర్చులకు గాను జిల్లా కలెక్టర్ నిధుల నుండి ఆర్థిక సహాయం అందించారు. జిల్లాలో ఉన్న పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ సహకారాలు అందించడానికి జిల్లా ఎస్పీ గారితో కలిసి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం నిజామాబాద్ జిల్లాలో నేరస్తుని దాడిలో అమరుడైన కానిస్టేబుల్ ప్రమోద్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రజల తరఫున జిల్లా పోలీస్ శాఖ తరఫున ఘనమైన నివాళి ఘటిస్తున్నానని తెలిపారు. నేటి ప్రశాంత సమాజం పోలీసు అమరవీరుల ప్రాణాల త్యాగ ఫలితమేనని, శాంతిభద్రతలు కాపాడుటలో పోలీసు 24 గంటలు నిర్విరామంగా పనిచేస్తూ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రజలకు రక్షణ కల్పిస్తున్నారు, తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు నక్స లైట్ల ప్రభావం తగ్గడంలో, తగ్గించడంలో పోలీసుల విరోచిత కృషి, పోలీసుల ప్రాణ త్యాగ ఫలితమే అన్నారు.పోలీసు కళాబృందం వారు సాంస్కృతిక కార్యక్రమాలతో నివాళి ఘటించారు కల్పించారు.ఈ కార్యక్రమం నందు జిల్లా అధనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, డి.ఎస్.పి ప్రసన్నకుమార్, డిఎస్పి నర్సింహ చారి, డిఎస్పి రవి, ఏవో మంజు భార్గవి, పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు, సిఐలు శివశంకర్, రాజశేఖర్, నాగేశ్వరరావు, నరసింహారావు, వెంకటయ్య, రామకృష్ణా రెడ్డి, ప్రతాప్, అధ్యక్షులు రామచందర్ గౌడ్, అర్ఎస్సైలు ఎం.అశోక్, కె అశోక్, సురేష్, సాయిరాం, రాజశేఖర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

ప్రభుత్వమందించే మద్దతు ధరను పొందాలి

:జిల్లా కలెక్టర్ హనుమంతరావు

రామన్నపేట అక్టోబర్ 21 ప్రభాతవార్త

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. మంగళవారం మండలంలోని ఇంద్రపాలనగరం, బోగారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వారు సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. అలాగే రామన్నపేట మండల కేంద్రంలోని బుడగ జంగాల కాలనీలో నిర్మాణం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రత్యేకంగా పరిశీలించారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో రాములు, పి.ఎసి.ఎస్ సీఈ.వో జంగారెడ్డి, మాజీ ఎంపీపీ పూస బాలమణి నరసింహ, సింగిల్ విండో డైరెక్టర్ నాగు ఆంజనేయులు, పెద్దగోని వెంకటేశం సింగిల్ విండో సిబ్బంది సాలయ్య, ఏఈ.ఓ కిరణ్, ఇంద్రపాలనగరం కార్యదర్శి రసూల్, భోగారం కార్యదర్శి జానీ వారితోపాటు రైతులు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ధాన్యాన్ని మధ్య దళారులకు అమ్మి మోసపోవద్దు

వలిగొండ అక్టోబర్ 21 ప్రభాతవార్త :



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని మధ్య దళారులకు అమ్మి మోస పోవద్దని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం మండలంలోని మాందాపురం, నాతాళ్ల గూడెం,రెడ్ల రేపాక గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడుతూ బుధవారం నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అవుతాయని, రైతులు తమ ధాన్యాన్ని 17తేమ ఉండేలా తాలు, మట్టి లేకుండా చూసుకోవాలని ఏఈవోలు నాణ్యత ప్రమాణాలు పాటిస్తే మిల్లర్లు ఇబ్బంది పెట్టరని అన్నారు. రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలైన టెంట్, వాటర్ సౌకర్యాన్ని కల్పించాలని అన్నారు. రానున్న రోజులలో ప్రభుత్వ స్థలాలు గుర్తించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులు విశ్రాంతి తీసుకునేందుకు భవనాలు నిర్మించేందుకై ప్రభుత్వానికి సిఫారసులు పంపించడం జరిగిందని, జిల్లాలో 98 ప్రభుత్వ కేంద్రాలు ఉన్నాయని అన్నారు. రైతులు తమ ధాన్యం తడవకుండా కాపాడుకుంటున్నారని కానీ రైతులు కూడా తడవకుండా ఉండేందుకు రైతుల కోసం విశ్రాంతి కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కొనుగోలు ప్రారంభమైన వెంటనే మిల్లర్లు ఎప్పటికప్పుడు ధాన్యాన్ని తీసుకునేందుకు సహకరిస్తామని తెలియజేయడం జరిగిందని, హమాలీలు కూడా పెద్ద ఎత్తున రావడం జరిగిందని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్కూల్లో మొత్తం ఎంతమంది విద్యార్థులు ఉన్నారని, ప్రస్తుతం పదవ తరగతిలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారని, సిలబస్ ఎంతవరకు పూర్తయిందని, పదవ తరగతి విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయుల బోధిస్తున్న పాఠాన్ని విన్నారు. విద్యార్థుల చేత ఇండియా మ్యాప్ వేయించారు. విద్యార్థులు ఇప్పటినుండే వార్షిక సంవత్సర పరీక్షలకు సన్నద్ధం కావాలని,100!! ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్యం అందించాలి మంగళవారం జిల్లా కలెక్టర్ మండలంలోని రెడ్ల రేపాక గ్రామంలో గల ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉప కేంద్రంలో ఎంతమంది సిబ్బంది ఉన్నారని, ఎంతమంది సిబ్బంది విధులు హాజరవుతున్నారని అటెండర్ ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా, లేవా అని సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్యం అందే విధంగా చూసుకోవాలని లేకుంటే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో రికార్డులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దశరథ, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఏఈఓ అంజనీ దేవి, ఎంఆర్ఐ కరుణాకర్ రెడ్డి, ఏపీఎం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని అమ్మి గిట్టుబాటు ధర పొందాలి

ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి ఎప్పటికప్పుడు రైస్ మిల్ లకు తరలించాలి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

చౌటుప్పల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:



రెతులు ఆరుగాలము కష్టపడి పండించిన వరి ధాన్యం ను మధ్య దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని అమ్మి గిట్టుబాటు ధర పొందాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. చౌటుప్పల్ డివిజన్ లోని వలిగొండ, రామన్నపేట, చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం, భూదాన్ పోచంపల్లి మండలాలలో మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు చౌటుప్పల్ ఆర్డీవో వి శేఖర్ రెడ్డితో కలిసి సుడిగాలి పర్యటన చేసి పలు గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో, రైతులతో మాట్లాడారు. ఆకస్మికంగా వర్షాలు కురుస్తున్నందున రైతులు మార్కెట్ కు తీసుకువచ్చిన ధాన్యముకు మ్యాచర్ చెక్ చేసి వెంట వెంటనే కాంటాలు వేసి రైస్ మిల్లులకు తరలించాలని ధాన్యం కొనుగోలు నిర్వాహకులకు తెలిపారు. ధాన్యం వర్షాలకు తడవకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కవర్లు కప్పుకోవాలని సూచించారు. రైతులు మార్కెట్లో కుప్పలుగా పోసిన ధాన్యం నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. రైతుల వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు ఇబ్బందులు పడకూడదని, కేంద్రాలకు ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యత ప్రమాణాలను పరిశీలించి తూకం జరిపించాలని, ఏ ఒక్క రైతు కూడా నష్టపోవడానికి వీలులేదన్నారు. కలెక్టర్ చౌటుప్పల్ మండలంలోని జై కేసారం స్వాముల వారి లింగోటం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, మండల తహసిల్దార్ వీరాబాయి, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, ఏ ఈ ఓ శంకరయ్య, దాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు పాల్గొన్నారు.

# నత్త నడకన ధాన్యం కొనుగోళ్లు..

ఆందోళనలో రైతన్నలు..

అకాల వర్షానికి తడిసిన ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రైతుల వేడుకోలు

నల్గొండ రూరల్ అక్టోబర్ 21, ప్రభాతవార్త:





నల్గొండ మండల పరిధిలోని ముషంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రంలో మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి ధాన్యం తడిసిందని, కొంతమేర ధాన్యం వరదకు కొట్టుకుపోవడం జరిగిందని మాజీ ఎంపిటిసి జిల్లా అంజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టపడి పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షానికి పంట చేలు నేలకొరిగాయని, కొంతమేర ధాన్యాన్ని కోసి దాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోస్తే వర్షానికి తడిసి రైతులు ఆరబెట్టడానికి అష్ట కష్టాలు పడుతున్నారని అన్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని త్వరితగతిన కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, తడిసిన ధాన్యాన్ని భేషరతుగా కొనుగోలు చేయాలని నిర్వాహకులు అలసత్వం వహించకుండా ఆదేశించాలని రైతులు అధికారులను కోరుతున్నారు.